AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary








epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 14 | శనివారం 12, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00


## పేద బిడ్డలకు
# అక్షర యజ్ఞం
## ఇంటిగ్రేటెడ్‌తో మరింత భవిత

- 5 వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కేసీఆర్
- లక్షల కోట్లు అప్పులు చేసినా..టీచర్ల నియామకం చేపట్టలే
- అందరికీ సమాన విద్య అందించాలన్నదే సర్కార్ లక్ష్యం
- కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు.

వివరాలు 4లో







పాఠకులు, ప్రచురణ కర్తలు, అక్షిత కుటుంబ సభ్యులకు విజయ దశమి శుభాకాంక్షలు.



దాస్ యం
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

8
## జిఎస్టీ స్కామ్‌లో ఇడి రంగ ప్రవేశం

## విద్యారంగంలో హుస్నాబాద్
# అభివృద్ధికి పెద్దపీట

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ శంకుస్థాపనలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

పేజీ 2లో

విద్యారంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో దీనిని సాకారం చేయబోతున్నామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేసారు.



## పేదల పట్ల చిత్తశుద్ధితో
# పనిచేస్తున్నాం

- ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించే లక్ష్యం
- పాన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి

పేజీ 2లో

పేద ప్రజల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని మంత్రి పొంగులేటి విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10 వేల 6 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు.



## 13న అలయ్ బలయ్ కార్యక్రమం

### ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వేదికగా కార్యక్రమం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 11న నిర్వహిస్తున్నా మని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఇంతకాలం నిర్వహిస్తూవచ్చారు. ఇప్పుడు ఆయన కూతురు విజయలక్ష్మి ఆ బాధ్యతలు తీసుకున్నారు.



## మూసీ మురికిని ఏం చేస్తారు

- మూసీలో ఉన్నవారంతా పేదలే
- వారికి అండగా బిజెపి ఉంటుంది
- 370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

వార్త 2లో

## దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని సీఎం గుర్తు చేశారు. తెలంగాణకు నిత్య విజ యాలు కలిగాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని సీఎం దుర్గామాతను ప్రార్థించారు.



## కేంద్రం నుంచి నిధులు తేవడంలో విఫలం

### కాంగ్రెస్, బిజెపిలపై హరీష్ రావు ఫైర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాలకు తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి చూపడంపై ఎక్స్ వేదికగా ఆయన స్పంధించారు. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది.. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది.





## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే

- కవితకు బెయిల్ రావడమే నిదర్శనం
- పేదల పొట్టగొడుతున్న బిజెపి ప్రభుత్వం
- కొండా సురేఖ, సీతక్కలపై కావాలనే దుష్ప్రచారం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

పేజీ 2లో

# పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించే లక్ష్యం**

**పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం**

**శంకుస్థాపనంలో మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

పేద ప్రజల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని మంత్రి పొంగులేటి విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10 వేల 6 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్కా వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రెటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో రూ. 657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల్లో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన స్కూల్ ఈ ప్రభుత్వం నిర్మాణం చేయబోతోందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 300 కోట్లతో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిందన్నారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందని.. ప్రవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిదశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం ఆయా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆంధోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## మూసీ మురికిని ఏం చేస్తారు

**మూసీలో ఉన్నవారంతా పేదలే**

**వారికి అండగా బీజెపి ఉంటుంది**

**370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర**

**మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే ముగురునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఎ÷-లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు.

## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే

**కవితకు బెయిల్ రావడమే నిదర్శనం**

**పేదల పొట్టగొడుతున్న బిజెపి ప్రభుత్వం**

**కొండా సురేఖ, సీతక్కలపై కావాలనే దుష్ప్రచారం**

**మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని చెప్పడానికి లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడమే నిదర్శనమని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపించారు. అదే కేసులో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియా కు బెయిల్ రావడానికి ఎందుకు అన్ని నెలలు పట్టిందని ఆయన ప్రశ్నించారు. బీజేపీ పదేళ్ల కాలంలో బీద ప్రజల పొట్ట కొట్టిందని, దేశంలో అధిక రేట్లు పెంచుతూ ప్రజలను ఇబ్బంది పెట్టిన బీజేపీకి బీద ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బీద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మూసీ ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీకి లోపాయికారి ఒప్పందం ఉందని, ఇరువురు కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే టార్గెట్‌గా పెట్టుకున్నారని పీసీసీ చీఫ్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వెనక్కి తీసుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ ఆ రోజే క్లోజ్ అయిందన్నారు. రేవంత్ కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పిస్తాంటూ జరుగుతున్న ప్రచారం లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై పార్టీ అధిష్టానం సైతం ఎటువంటి వివరణ తమను కోరలేదని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కావాలని చేసినవి కావని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ వైఖరి వల్లే కొండా సురేఖ అలాంటి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందన్నారు. అయినా ఆమె అలా మాట్లాడాల్సింది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఇదే అంశంలో హీరో నాగార్జున కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ఈ కేసులో కోర్టు ఏం చెబుతుందో చూద్దామన్నారు. అలాగే ఫిరోజ్ ఖాన్‌పై ఎంఐఎం దాడి ఘటనపై సైతం పీసీసీ చీఫ్ స్పందించారు. ఎంఐఎంతో స్నేహం వేరు, శాంతిభద్రతలు వేరని ఆయన పేర్కొన్నారు.

# విద్యారంగంలో హుస్నాబాద్ అభివృద్ధికి పెద్దపీట

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ శంకుస్థాపనలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**





విద్యారంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో దీనిని సాకారం చేయబోతున్నామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. రూ. 5 వేల కోట్లతో ఈ పాఠశాలల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.180 కోట్లతో ఒక్కో పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.విద్యార్థి నాయకుడిగా మీ అందరి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానని, విద్యా , వైద్యం , టూరిజం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన అన్నింటిపై దృష్టి సరించామని చెప్పారు. జీవో 190 ద్వారా నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ఏర్పాటు చేశామన్నారు. నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకునేల భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ వివిధ విద్యా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామిని అయ్యానని మంత్రి పొన్నం తెలిపారు. రాష్ట్రంలో 25 వేల పాఠశాలలకు రూ.1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, స్కూల్స్‌కు ఉచిత విద్యుత్, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ సిబ్బందికి జీతాలపై ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు19 వేల ప్రమోషన్‌లు, 35 వేల బదిలీలు చేశామని, డీఎస్సీ ద్వారా 10 వేల మందికి నియామక పత్రాలు అందించామని చెప్పారు. గురుకులలో మెస్ బకాయిలు చెల్లించడంతో పాటు, అద్దె బకాయిలు కూడా చెల్లిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోపు ఈ పాఠశాల భవనం నిర్మాణం పూర్తి చేస్తామని, అన్ని రకాల వాతావరణానికి తగిన విధంగా ఈ భవన నిర్మాణం జరుగుతుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. అన్ని రకాల వసతులు అంతర్జాతీయ స్థాయిలో కల్పించి తీర్చిదిద్దుతామన్నారు. ఈ ప్రాంతం అంతా ఎడ్యుకేషన్ హబ్‌గా మారాలని.. కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్ ఆ రోజులోనే తెచ్చామని చెప్పారు. ఇన్నోవేషన్ పార్క్ త్వరలోనే భూమి పూజ కార్యక్రమం ఉంటుందని, బస్వపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్రంకు స్థల పరిశీలన చేశామని, త్వరలోనే భూమి పూజ కార్యక్రమం చేసుకుంటామన్నారు. సర్వాయి పేటలో టూరిజం హబ్, ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి రూ. 37 కోట్లు కేటాయించుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

**విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు**

**ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దే లక్ష్యం**

**లక్ష్మీపురంలో గురుకులానికి శంకుస్థాపనలో భట్టి**

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**



కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరు చుకుంటూ ముందుకెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒక్కటి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం పెరుగుతుందని అన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో విద్యార్థులకు భోధన అందిస్తామని.. సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం కోసం ఈ ఏడాదికి రూ.5వేల కోట్లు కేటాయించామని అన్నారు భట్టి విక్రమార్క. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకి శంఖుస్థాపన చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కులం ,మతం పేరు మీద గురుకులాలు ఏర్పాటు చేశారని.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందరూ కలిసి ఒక్క దగ్గర చదువుకుంటారని అన్నారు. రాష్ట్ర ,దేశ నిర్మాణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 25 వేల పాఠశాలలో రూ. 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల పండగా

**ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు అట్టహాసంగా శంకుస్థాపన**

**మారనున్న విద్యారంగ పరిస్థితులు**

**పేదల విద్యకు కట్టుబడి ఉన్నామని మంత్రుల ప్రకటన**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిద్ధం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. రాష్ట్రంలోని దాదాపు 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భవనాల నిర్మాణానికి మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పునాదిరాయి వేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని కొందుర్గులో ఏర్పాటు చేయనున్న బడి భవనాలకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షాద్‌నగర్,మధిర, కొడంగల్, ఖమ్మం, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, పరకాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట నియోజకవర్గాల్లో శంకుస్థాపనలు జరిగాయి. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. నల్లగొండలోని గందంవారి గూడెంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు కోమటిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేసీఅర్‌పై విమర్శలు చేశారు. కేసీర్ ఫామ్‌హౌస్‌లో పడుకుంటే కేటీఆర్, హరీష్‌రావు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదని కేవలం ఈ కాలంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. తాము మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, ఉద్యోగాలు ఇస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా త్వరలోనే ఇస్తామని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు భూమి పూజ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. చిత్తశుద్ధితో పేదల అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని అందుకే ఇలాంటి పాఠశాలలు 28 ఏర్పాటు చేస్తున్‌ట్టు చెప్పారు. మౌలిక సదుపాయలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పథకం కింద రూ.657 కోట్లు కేటాయించినట్టు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్కూళ్లు పెట్టి వసతులు కల్పించలేదన్నారు. ఇప్పుడు తాము మాత్రం రూ.125 నుంచి రూ.150 కోట్లతో అద్భుతమైన నిర్మాలు చేస్తున్నట్టు వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేయబోయే స్కూల్‌కు శంకుస్థాపన చేశారు డిప్యూటీ సీఎం మల్ల భట్టి విక్రమార్క. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిందన్నారు. వాటిని సరిచేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో ఐక్యతను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్టు వెల్లడించారు. ఇక్కడ ప్రపంచ స్థాయి బోధన అందిస్తామన్నారు. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ దశల వారీగా మిగతా నియోజకవర్గాల్లో కూడా కట్టిస్తామన్నారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలంలో అడవి సోమన్ పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యతోపాటు మిగతా రంగాల అభివృద్ధి కోసం తాము సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు శ్రీధర్ బాబు. ఓవైపు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. పదేళ్ల పాటు అప్పులు పెరిగాయే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం శంకుస్థాపన చేశారు. పేదలకు ఉన్నత విద్యా కల్పించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు యా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం వద్ద నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మోడల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. సుమారుగా 20 ఎకరాల్లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం, బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ సిబ్బందికి నివాస సముదాయాలు ఏర్పాటు చేసేలా నమూనా రూపొందించారు. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, యాంప్ థియేటర్ వంటి అధునాత సౌకర్యాలు కల్పిస్తారు. రెండు అంతస్తుల్లో క్లాస్ రూమ్‌లు, మూడు అంతస్తుల్లో బాలబాలికలకు వేర్వేరు హాస్టళు ,, 5 అంతస్తుల్లో సిబ్బందికి వసతి సౌకర్యాలు.. ఇలా వేర్వేరు బ్లాక్‌లు ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రికెట్ గ్రౌండ్, ఫుట్‌బాల్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులతోపాటు ఔట్‌డోర్ జిమ్, ఓపెన్ ఎయిర్ థియేటర్ ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో గురుకులంలో 2,560మంది విద్యార్థులు ఉండేలా నిర్మాణాలు చేపట్టనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసే లైబ్రరీలో 5వేల పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నారు. 900 మంది ఒకేసారి కూర్చుని భోజనం చేసేలా డైనింగ్ హాల్‌ను నిర్మించనున్నారు.



# విద్య విధానంలో విప్లవాత్మక మార్పులు

**కొడంగల్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల**

**పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్. గురునాథ్ రెడ్డి.**

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి**

**కుల మతాలకు అతీతంగా అందరికీ ఒకే చోట విద్యాభ్యాసం,వసతి**

**సమీకృత గురుకులలో 2560 మంది విద్యార్థులు... 120 మంది టీచర్లు**

**జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**

కొడంగల్,అక్షిత ప్రతినిధి :







సమీకృత గురుకులలో అంతర్జాతీయ సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం ఒక్కొ గురుకులంలో 2560 మంది విద్యార్థులకు చేరడానికి అవకాశం ఉంటుంది. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,ఓసి ఇలా అన్ని వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకోవచ్చు. ప్రతి పాఠశాలలో 120 మంది చొప్పున టీచర్లు పనిచేస్తారు నిర్మాణ బాధ్యతలు రోడ్లు భవనాల శాఖకు అప్పగించారు సమీకృత గురుకులాలు అందుబాటులోకి వస్తే విద్యార్థులకు వసతి కష్టాలు తీరుతాయని ప్రభుత్వం భావిస్తుంది. విద్యా వ్యవస్థను మెరుగుపరచి, అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి అన్నారు. పాత కొడంగల్ పరిసర ప్రాంతంలో యువ భారత్ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లతో కలిసి చైర్మన్ భూమి పూజ గావించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునికంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ విద్యార్థులకు ఒకే ఆవరణలో భోధన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కొడంగల్ లో 20 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్ లు, లైబ్రరీలను ఏర్పాటు చేనున్నట్లు ఆయన తెలిపారు. కుల, మత, వర్గ అంతరాలు లేని విద్యా సౌధంలో క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్ బాల్ గ్రౌండ్స్ తో పాటు బాస్కెట్ బాల్, టెన్నిస్ కోర్టులను ఏర్పాటుచేసి విద్యార్థులను విద్యతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. తెలంగాణ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ ప్రత్యేకంగా ఉన్నతాధికారితో కూడిన విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా వైద్య విద్యతో పాటు ఉద్యోగ భృతి పొందే విధంగా అవకాశ కల్పించేందుకు సాంకేతిక , నైపుణ్యత అభివృద్ధికై శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.భూమి పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత నాయక్, ఇఇ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్, డిఎస్సి డబ్ల్యూఓ మల్లేశం, డిటిడబ్ల్యూఓ హనుమంతరావు, బిసిడబ్ల్యూఓ ఉపేందర్, తహసిల్దార్ విజయ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషా రాణి, కమిషనర్ బలరాం నాయక్ లతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- దసరా పండుగ సంధర్భంగా అన్ని గ్రామాల్లో గట్టి బందోబస్తు**

**- ప్రజలు సంతోషంగా దసరా జరుపుకోవాలి**

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి




రామన్నపేట మండలంలో అన్ని గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రామన్నపేట ఎస్సైపి మల్లయ్య తెలిపారు. ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జరగబోయే దసరా పండుగ వేడుకలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువకులు గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మండలంలో ఎక్కడైన గుర్తు తెలియని వ్యక్తులు,అనుమానస్పదంగా తిరుగుతున్నట్లైతే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. దసరా పండుగ అందరూ సంతోషంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జరుపుకోవాలని ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన వాటికి కారకులైన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని అవసరమైతే కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు






కోదాడ అక్షిత ప్రతినిధి

దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక వర్తక సంఘం బజార్లో గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గమ్మ దేవి మండపం వద్ద అమ్మవారి పూజ కార్యక్రమాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు అనంతరం మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించిన మహిళలకు బహుమతులను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి పురుషోత్తం అరుణ చల్లా ప్రకాష్ దంపతులు ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు మొదటి బహుమతి ఓరుగంటి విజయలక్ష్మి పాండు గెలుపొందగా వారికి దాత బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి పురుషోత్తం అరుణ దంపతులు పది తులాల వెండి సామాగ్రిని అందజేశారు ద్వితీయ బహుమతి చీదేళ్ల సత్యనారాయణ దంపతులు ఏడు తులాల వెండిని అందజేశారు మూడవ బహుమతి , కన్సోలేషన్ బహుమతులను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి పురుషోత్తం అరుణ దంపతులు మహిళలకు అందజేశారు అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ముఖ్య అతిథులు బిజెపి సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా జనార్ధన్ ఓరుగంటి కిట్టు పాండు భాస్కర్ బొడ్ల సాయి చల్ల అశోక్ చింతల వీరయ్య గోవిందరావు కల్వకుంట్ల రవి నూనె నాగన్న పాల్గొన్నారు.

# అశ్వత్థామ ఆకు పై రతన్ టాటా చిత్రాలు...

యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో

ఇండియన్ బిసినెస్ లెజెండ్, గొప్ప మానవతావాది రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు. ఆయన మరణం పట్ల యావత్ దేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. రతన్ టాటా గుర్తుగా రామన్నపేట మండల కేంద్రం బి సి కాలనీ కి చెందిన సూక్ష్మకళాకారిని కళ్లెం ధనోజ అశ్వత్థామ ఆకు పై వేసిన రతన్ టాటా చిత్రం ను శుక్రవారం అద్భుతంగా చిత్రించారు. రతన్ టాటా గుర్తుగా కళ్లెం ధనోజ ఆకుచిత్రాలు చిత్రించి చూపరులను ఆకట్టుకుంటున్నారు. వృత్తి పరంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం లో గెస్ట్ లెక్చరర్ కళ్లెం ధనోజ ప్రవృత్తి మాత్రం సూక్ష్మచిత్రాలు చిత్రించడానికి ఎంచుకున్నారు. జాతీయ నాయకులు, వివిధ రాజకీయ నాయకులు, దేవుళ్ళ చిత్రాలను ఆకుపై చిత్రీకరించారు.కళకేది కాదు అర్హం అంటూ ఆకు చిత్రాలతో ముందుకు పోతున్నాడు కళ్లెం ధనోజ.




# ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్



వరంగల్, అక్షిత బ్యూరో:

శివనగర్ లోని లవ్లీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవలకు కమిటీ వారి ఆహ్వానం మేరకు అన్నదానం ప్రత్యేక పూజ కార్యక్రమం కు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకుడు కలకొండ అభినాష్,కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు పాల్గొన్నారు...

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి

పూలను పూజించి, ప్రకృతిని ఆరాదించే ఆడబిడ్డల పూలపండుగ, బతుకమ్మ వేడుకలు గౌతమి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయం వేముకుంటలో ఆలయ కమిటీ సభ్యులు గుట్టపు విజయలక్ష్మి రవీందర్ రావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వేడుకలలోముఖ్య అతిధి గా శేరిలింగంపల్లి శాసన సభ్యులు గాంధీ సతీమణి అరికె పూడి శ్యామల దేవి, గౌరవ అతిధిగా డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘు నాథ్ రెడ్డి లు హాజరై ఆటపాటలలో పాల్గొని మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంబరాలలో చుట్టుపక్కల కాలనీల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఉత్సవాలు జరుపుకున్నారు , తదనంతరం షుమారు 200 మంది మహిళలు గంగారం చెరువువద్దకు వెళ్లి బతుకమ్మలను గంగమ్మతల్లికి హారతి ఇచ్చి చెరువులో వదిలినారు. ఈ కార్యక్రమంలో గౌతమినగర్ కాలనీ అధ్యక్షులు ప్రసాద్ రావు, గాంధీచౌదరి, కట్ల షేకర్ రెడ్డి, శ్రీకాంత్, రామాంజనేయులు, యాదయ్య, శ్రీను, రాజు, ఆలయ అర్చకుడు శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరాన్ని ప్రతీక**

**జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి**

వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి



సద్దుల బతుకమ్మ పండుగ నేపథ్యంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని త్రిశక్తి దేవాలయం హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేడుకలలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగను పూల పండుగ ఘనంగా నిర్వహిస్తారని వాడవాడల్లో వీధి వీధుల్లో మహిళలందరూ ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారని మరియు ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకునికి అరుదైన గౌరవం

**- రెండవసారి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా షేక్ చాంద్**

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

రాష్ట్ర కమిటీ

10-10-2024.

Ref.no- 06-10-2024.dt.tuf
09-10-2024.dt tuf

నియామక పత్రం

శ్రీ షేక్ చాంద్ పాషా గారిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మైనారిటీ విభాగం రాష్ట్ర కన్వీనర్ గా నియమిస్తూ ప్రకటించటమైనది

DR చీమ శ్రీనివాస్
చైర్మన్

రామన్నపేట పట్టణానికి చెందిన మళ్లీ దశ ఉద్యమ నేత షేక్ చాంద్ ను తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ గా ఎంపికయ్యారు.నియామాక పత్రంను తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు. రామన్నపేట పట్టణానికి చెందిన షేక్ చాంద్ 2001 మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.పలు సంఘాలతో మమేకమై తనకిచ్చిన బాధ్యతలను దిగ్విజయంగా పూర్తి చేశారు ఉద్యమ నేపథ్యంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు తనకు పదవి అప్పగించిన జననేత పిడికెడు మందితో వందలు వేలు లక్షల్లో తెలంగాణ ఉద్యమకారులను ఏకతాటిపై తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ గారికి, రాష్ట్ర, జిల్లా, మండల, స్థానిక ఉద్యమకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుఅందజేశారు.

# బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా పల్లాటి రాములు ఏకగ్రీవ ఎన్నిక

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :

బి ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మంచాల మండలం నోముల గ్రామానికి చెందిన పల్లాటి రాములు గురువారం ఎన్నికయ్యారు. బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్సిరాం వర్ధంతిని ఇబ్రహీంపట్నం లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు




రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, గుండెల ధర్మేందర్, గ్యార జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల మండల, మున్సిపాలిటీల నాయకులు పాల్గొన్నారు.

# డిఎస్పీగా క్రికెట్ సిరాజ్

**నియామక పత్రం అందచేసిన డిజిపి**

హైదరాబాదీ, అక్షిత ప్రతినిధి :

టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు నెలలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని సిరాజ్‌కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ జితేందర్ సిరాజ్‌కు డీఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ భారత దేశానికి, మన తెలంగాణకు గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్‌ను సీఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాధించాడని సీఎం ప్రశంసించారు. భారత ప్లేయర్‌గా ఏడేండ్లుగా సేవలు అందిస్తుండటమేకాక, ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలుపు బృందంలో సిరాజ్ ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# రెండు ఎన్నికలు, రెండు ఫలితాలు!




జమ్ము కాశ్మీర్ శాసనసభ ఎన్నికల ఫలితాలకు గొప్ప ప్రాధాన్యత వుంది. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకత్వంలోని కూటమి 90 స్థానాలలో 49 గెలుచుకోవడం మోడీ ప్రభుత్వంపైన, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి దాని ప్రత్యేక ప్రతిపత్తిని లేకుండా చేసిన దాని నిరంకుశ చర్యల పైన పెద్ద విజయం. తమ తరపున బినామీ శక్తులను రంగంలోకి దించి వేర్పాటువాద శక్తులను ప్రోత్సహించి ఓట్లను చీల్చాలనే బిజెపి ఎత్తులను కూడా కాశ్మీర్ లోయలో ప్రజలు వమ్ము చేశారు. లోయలో బిజెపికి 2.2 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయంటే కాశ్మీర్ ప్రజల అస్తిత్వాన్ని నాశనం చేసేందుకు హిందూత్వ శక్తులు ఆడిన నాటకాన్ని వమ్ము చేశారని అర్థం. అదే సమయంలో జమ్మూలో బిజెపి (గతం కంటే మూడు అదనంగా తెచ్చుకుని) 29 స్థానాలతో విజయం సాధించడం, కాంగ్రెస్ కేవలం ఒక సీటు మాత్రమే తెచ్చుకోవడం చూస్తే జమ్ము కాశ్మీర్ లోయ మధ్య మతపరమైన విభజన మరింత తీవ్రమైందని తెలుస్తుంది. కొత్త ప్రభుత్వం జమ్మూ ప్రాంత ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించడం, చోటు కల్పించడం ఎలాగన్నది పెద్ద సవాలుగానే ఎదుర్కొనవలసి వుంటుంది.

### ఒమర్ అబ్దుల్లాకు సవాళ్లు

ఒమర్ అబ్దుల్లా నాయకత్వంలో ఏర్పడే నూతన ప్రభుత్వం తీవ్ర అవరోధాల మధ్య పని చేయవలసి వుంటుంది. ఇది ఒక కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వంగా శాసనసభగా పనిచేయాల్సి వుంటుంది. జమ్ము కాశ్మీర్ గవర్నర్ విస్తారమైన అధికారాలు చలాయించబోతున్నారు. జమ్ము కాశ్మీర్ పునర్విభజన చట్టం నిబంధనలకు సవరణలు చేయడం ద్వారా ఈ అధికారాలను మరింత బలోపేతం చేశారు. కాశ్మీర్ ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వం లాంటి పరిస్థితినే ఎదుర్కొనవలసి వస్తుంది. జమ్ము కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని వెంటనే పునరుద్ధరించుకునే పోరాట క్రమంలో ప్రభుత్వ ఏర్పాటు మొదటి మెట్టుగా చూడాల్సి వుంటుంది. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్రం పెత్తనం చేసే విధానాన్ని అడ్డుకోవాలంటే పూర్తి స్థాయి రాష్ట్ర హెూదా పునరుద్ధరణ వల్ల మాత్రమే బాట ఏర్పడుతుంది.

### హర్యానాలో ఊహించని ఫలితాలు

హర్యానాలో బిజెపి విజయం ఊహించనిదే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మొగ్గు వుందనే అభిప్రాయం విస్తారంగా వుండింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ ఆ పార్టీనే విజయం సాధిస్తుందని చెప్పాయి. కానీ తీరా చూస్తే కాంగ్రెస్ కేవలం 37 మాత్రమే తెచ్చుకోగా బిజెపి 48 స్థానాలతో విజయం సాధించింది. బిజెపికి 39.9 ఓట్ల శాతం రాగా కాంగ్రెస్ 39.3 ఓట్ల శాతం వచ్చింది. అంటే తేడా కేవలం 0.6 శాతం మాత్రమే వుంది. ఆప్‌కు 1.8 శాతం ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో చూస్తే కాంగ్రెస్ ఆప్, సమాజ్‌వాది పార్టీలతో సీట్ల సర్దుబాటు కుదుర్చుకోలేకపోయిన ప్రభావం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. బిజెపి జాట్ యేతర కులాల కూటమి మద్దతు కూడగట్టడంలో ఫలప్రదమైనట్టు కనిపిస్తుంది. భూపేందర్ సింగ్ హుడా నాయకత్వం కారణంగా కాంగ్రెస్ జాట్ యేతర కులాలను ఆకట్టుకునేలా విశాలంగా ఆకర్షించలేక పోయింది. ముఠా తగాదాలు, అనైక్యత కూడా కాంగ్రెస్ దెబ్బ తినడానికి కారణమైంది. బిజెపి, ఆరెస్సెస్‌లు మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని ఓ క్రమపద్ధతిలో సాగించిన మతపరమైన ప్రచారం కూడా ఇందుకు కారణమైందనే విషయం అంతగా గమనంలోకి రావడం లేదు. ఈ ప్రచారాలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ దాదాపుగా విఫలమైంది. హర్యానాలో బిజెపి విజయం హిందూత్వ శక్తులకు మరింతగా కొమ్ములు తెస్తుందనడంలో సందేహం లేదు.

### మరింత దృఢంగా ముందుకు

బిజెపి కేంద్రంలో మెజార్టీ తెచ్చుకోవడంలో ఎదురుదెబ్బ తిన్నప్పటికీ హిందూత్వ కూటమి ఓట్లను కూడగట్టడంలో దాని బలాన్ని ఎంతమాత్రం తక్కువ అంచనా వేయడానికి లేదని లోక్‌సభ ఎన్నికల తర్వాత సిపిఎం హెచ్చరించింది. బిజెపి, ఆరెస్సెస్ భావజాలం పైన, రాజకీయాల పైన నిరంతరాయంగా పోరాటం సాగించేలా వామపక్ష, లౌకిక, ప్రజాస్వామిక శక్తుల సంకల్పాన్ని హర్యానా ఎన్నికల ఫలితాలు మరింత దృఢతరం చేయాలి.

# ఎస్సీ వర్గీకరణకు అడుగు

**జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నియామకం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌కు ప్రభుత్వం సూచించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు నియమించిన ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని, ఆ తర్వాతే ఉద్యోగ నియామకాలకు సంబంధించి కొత్త నోటిఫికేషన్లు వేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉపకులాల వారీగా ఎస్సీల వెనుకబాటుతనాన్ని కమిషన్ అధ్యయనం చేయనుంది. ఎస్సీ వర్గీకరణ కోసం 2011 జనాభా లెకలను పరిగణనలోకి తీసుకొని, ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశిరచారు. కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని సీఎస్‌కు సూచించారు. మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో చర్చించడంతో పాటు, వాటన్నింటినీ ఏకసభ్య కమిషన్‌కు అందించాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదుల స్వీకరణకు ఉమ్మడి పది జిల్లాల్లో ఒకోరోజు పర్యటించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు.

# దుర్గమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి: ఎస్సై అంతిరెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ యందు ఏర్పాటుచేసిన కనక దుర్గ విగ్రహాన్ని చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి దర్శించుకుని భక్తులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని చెప్పటం జరిగింది . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వైఎస్ సర్పంచ మోర్తాల సీతారెడ్డి , శివగంగా లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకట్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి , చింత్రాల బాలచంద్రు , రాజు , ఏసు తదితరులు పాల్గొనడం జరిగింది .

# సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**సూర్యాపేట అక్షిత బ్యూరో**



విజయదశమి పర్వదినం సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకుమాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని వేడుకున్నారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, దుష్ట శక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా ఈ పండుగ జరుపుకుంటున్నామని వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని, ఎప్పటికైనా మంచిదే అంతిమ విజయమని మానవాళికి చాటి చెప్పిందని ఆయన తెలిపారు. దసరా పండుగలో మన సాంప్రదాయం సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందన్నారు. జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# పేద బిడ్డలకు అక్షర యజ్ఞం



## 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కేసీఆర్

## లక్షల కోట్లు అప్పులు చేసినా.. టీచర్ల నియామకం చేపట్టలే

## పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు విస్మరించారు

## అందరికీ సమాన విద్య అందించాలన్నదే సర్కార్ లక్ష్యం

## కొందరు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సీఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేంవత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం



అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్సై నవీన్ కుమార్



**అక్షిత న్యూస్ అనంతగిరి**

అనంతగిరి మండలంలోని అమీనాబాద్ గ్రామంలో దేవీ నవరాత్రులలో భాగంగా శుక్రవారం భవాని యూత్ కమిటీ సభ్యులు అన్నదాన దాతల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతగిరి మండల స్థానిక ఎస్సై నవీన్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన సమయంలో వివాదాలకు పోకుండా ఉండాలని నిమజ్జన సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్త వహించాలని యువత డ్రగ్స్ కు మద్యం మత్తు లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చిన దాతలకు భవాని యూత్ సభ్యులకు అన్నదాన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి దీవెనలతో గ్రామప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరావు భవాని యూత్ కమిటీ సభ్యులు అన్నదాన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి మరణించిన హనిమికి నివాళులు.. ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన రైతు కూలీ మాలోతు హనిమి పిడుగు పాటుకు గురై మరణించడంతో శుక్రవారం పార్థీవ దేహానికి పూలమాలలు వేసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అధికారులతో మాట్లాడి వారికి ఆర్థిక సహాయం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ కు ఫోన్ చేసి బాధిత కుటుంబానికి వెంటనే నష్ట పరిహారం అందేలా చేయాలని ఆదేశించారు. అనంతరం పిడుగు పాటుకు గాయపడిన పలువురు రైతులను కలిసి మాట్లాడి వారికి ధైర్యమిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ప్రయోగాలకు సిద్ధమైన సూర్యకుమార్

## మూడో టీ20లో కీలక మార్పులు చేసే అవకాశం



**అక్షిత ప్రతినిధి :**

భారత్, బంగ్లాదేశ్ మధ్య టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో చివరి మ్యాచ్ హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ ప్లేయింగ్-11లో కొన్ని మార్పులు చేయవచ్చు. భారత్ వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి సిరీస్‌ని కైవసం చేసుకుంది. ఇప్పుడు బంగ్లాదేశ్‌ను క్లీన్‌స్వీప్ చేయడంపైనే ఆ జట్టు దృష్టి ఉంది. భారత్ సిరీస్‌ని చేజిక్కించుకుంది. కాబట్టి సూర్యకుమార్ కొన్ని ప్రయోగాలు చేసేందుకు సిద్ధమయ్యాడు. మూడో టీ20 మ్యాచ్‌లో వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్‌ను తొలగించవచ్చు. సంజూ శాంసన్ ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ చేశాడు. కానీ, భారీ ఇన్నింగ్స్ ఆడడంలో విజయం సాధించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేసి అవుటయ్యాడు. అదే సమయంలో రెండో టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో శాంసన్ 10 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ శాంసన్ ఓపెనర్‌గా వచ్చాడు. ఇటువంటి పరిస్థితిలో, అతన్ని చివరి మ్యాచ్‌లో ప్లేయింగ్ -11 నుంచి తొలగించవచ్చు. అతని స్థానంలో జితేష్ శర్మకు అవకాశం లభించవచ్చు అని తెలుస్తోంది. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ మ్యాచ్‌లో అరంగేట్రం చేయవచ్చు. అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో అతనికి ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వవచ్చు. చివరి మ్యాచ్‌లో అర్ష్‌దీప్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చు. మయాంక్ యాదవ్ ఇప్పటివరకు కేవలం 2 టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అతనికి విశ్రాంతి ఇవ్వకపోవచ్చు. ఇది కాకుండా, వరుణ్ చక్రవర్తికి విశ్రాంతి ఇవ్వబడుతుందని భావించలేదు. ఎందుకంటే, అతను మూడేళ్ల తర్వాత జట్టులోకి తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పు ఉండవచ్చు. వాషింగ్టన్ సుందర్‌కు విశ్రాంతి లభించవచ్చు. అతని స్థానంలో ఇప్పటి వరకు బెంచ్‌లో ఉన్న తిలక్ వర్మను తీసుకోవచ్చు. నితీష్ రెడ్డి, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్ జట్టులో కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్-11..

అభిషేక్ శర్మ, నితీష్ రెడ్డి, సూర్యకుమార్ యాదవ్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, ర్యాన్ పరాగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్.

# తొలి టి20లో నితీశ్‌కు తుది జట్టులో చోటు

**అక్షిత ప్రతినిధి :**

ఆడింది ఒకే ఒక్క ఐపీల్ సీజన్.. కానీ అదరగొట్టాడు.. ఆడుతున్నది రెండో అంతర్జాతీయ మ్యాచే.. కానీ దుమ్మురేపాడు.. టి20ల్లో బంతిని ఎలా కొట్టాలో చూపుతూ.. ఇన్నింగ్స్ గేర్ ఎలా మార్చాలో చెబుతూ.. చెలరేగిపోయాడు. ఇదంతా తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి గురించి. కేవలం 21 ఏళ్లున్న ఈ కుర్రాడు బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టి20లో ఎలాంటి బాదుడు బాదాడో అందరూ చూశారు. ఏడు సిక్సర్లతో విధ్వంసాన్ని రుచి చూపించాడు. ఏమాత్రం బెరుకు లేకుండా కళ్లు చెదిరే షాట్లతో బౌలర్లను బెంబేలెత్తించాడు. అటు అభిమానులను ఉర్రూతలూగించాడు. కుదురుకోవడానికి కొంత సమయం తీసుకున్నా.. బాదుడు మొదలెట్టాక తగ్గలేదు. అన్నీ చక్కటి క్రికెటింగ్ షాట్లే. అన్నీరకరకాల షాట్లే. నితీశ్ కుమార్ రెడ్డి 2024 ఐపీఎల్ సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున మంచి ప్రదర్శన చేశాడు. దీంతో ఆ వెంటనే జింబాబ్వే టూర్ కు ఎంపిక చేశారు. కానీ, గాయం కారణంగా ఆడలేకపోయాడు. అలా అప్పుడు మిస్ అయిన లక్.. ఇప్పుడు తన్నుకుంటూ వచ్చింది. బంగ్లాదేశ్ తో మూడు టి20ల సిరీస్ కు ప్రకటించిన జట్టులో నితీశ్ ఉన్నాడు. కానీ.. కూర్పు కారణంగా తుది జట్టులో ఆడించడం కష్టమే అయింది. ఇంతలో అనుకోని విధంగా ఆల్ రౌండర్ శివమ్ దూబె గాయపడ్డాడు. అతడి స్థానంలో మరో తెలుగు క్రికెటర్ తిలక్ వర్మకు చోటు దక్కినా.. అతడు జట్టుతో చేరేసరికి టైం పట్టింది. ఈ నేపథ్యంలోనే తొలి టి20లో నితీశ్ కు తుది జట్టులో చోటు దొరికింది. ఆ మ్యాచ్ లో మెరుగ్గా ఆడడంతో రెండో మ్యాచ్ లోనూ అవకాశం ఇచ్చారు.రెండో టి20లో నితీశ్ స్థానంలో తిలక్ వర్మను ఆడిస్తారని అందరూ భావించారు. జట్టు మేనేజ్ మెంట్ విన్నింగ్ ఎలెవెన్ ను మార్చకూడదని భావించిందో ఏమో..? నితీశ్ కు మరో అవకాశం ఇచ్చింది. దీనిని అతడు రెండు చేతులా సద్వినియోగం చేసుకున్నాడు. నమ్మకాన్ని నిలబెట్టాడు. కాగా, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్ వంటి ఆటగాళ్లు ఉన్నప్పటికీ నితీశ్ ను అత్యంత కీలకమైన నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు పంపింది టీమ్ మేనేజ్ మెంట్. అతడు దీనికి సంపూర్ణ న్యాయం చేశాడు. జట్టులో గొప్ప బ్యాటర్ ఆడే స్థానంలో బ్యాటింగ్ దిగినా ఒత్తిడికి గురికాలేదు. ఇక నితీశ్ బ్యాటింగ్ పై ఎంత చెప్పినా తక్కువే. బంగ్లా సీనియర్ ఆటగాడు మహ్మదుల్లా బౌలింగ్ లో లాంగాన్‌లో సిక్స్ కు లాఫ్ట్, స్పిన్నర్ రిషాద్ బౌలింగ్ లో లాంగాఫ్ లోకి మరో లాఫ్ట్, తర్వాత స్లాగ్ స్వీప్ తో లాంగాన్ లోకే సిక్స్.. పేసర్ ముస్తాఫిజుర్ ఆఫ్ కటర్ ఫ్లాట్ సిక్స్ ఇలా చెలరేగిపోయాడు.

# రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు

## రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి

## టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని

**అక్షిత ప్రతినిధి :**

భారత క్రికెట్ చరిత్రలోనే అంతర్జాతీయ వన్డేల్లో ఏకంగా మూడు డబుల్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు కెప్టెన్ రోహిత్ శర్మ. 2007లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రోహిత్.. మొదటి మూడు మ్యాచ్‌ల్లో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేవాడు. ఆ తర్వాత అతడి నాలుగో వన్డే మ్యాచ్ నుంచి జట్టులో ఓపెనర్‌గా ఆడిన మొదటి మ్యాచ్‌లోనే 93 బంతుల్లో 83 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రోహిత్ దూకుడు ప్రదర్శనతో భారత జట్టు 48 ఓవర్లలోనే 258 పరుగులు చేసి 3-1 తేడాతో సిరీస్‌ని దక్కించుకుంది. అయితే



తాజాగా ఈ మ్యాచ్‌లో రోహిత్ ఆటతీరుని గుర్తు చేసుకున్నాడు టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ. రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి అంటూ కొనియాడాడు. 'రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు. అతడి ఆటతీరుకి నేను చాలా సంతోషిస్తున్నాను. అతడికి టాలెంట్ దేవుడిచ్చిన బహుమానం. ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం రోహిత్‌కి చాలా అవసరం. జట్టులో గొప్ప స్థాయికి చేరుకోవడానికి ఇలాంటి ప్రదర్శన ఆత్మవిశ్వాసాన్నిస్తుంది. వ్యక్తిగతంగా అతడు ఆడే విధానానికి నేను చాలా ఆనందంగా ఉన్నాను. అప్పుడు రోహిత్, మనోజ్ తివారిలు జట్టులో ఓపెనర్లుగా ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కచ్చితంగా దూకుడుగా ఆడేవాళ్లు ఉండాలనుకున్నాం. మనోజ్ అలాంటి ప్రదర్శన చేయలేదు. కాబట్టి రోహిత్ దాన్ని సవాలుగా తీసుకున్నాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఓపెనర్‌గా మంచి ప్రదర్శనలు ఇస్తున్నాడు' అంటూ ధోనీ రోహిత్‌ను ప్రశంసించాడు. కాగా రోహిత్ 265 వన్డే మ్యాచ్‌ల్లో 10,866 పరుగులు చేశాడు. ఇదిలా ఉండగా, హిట్‌మ్యాన్ తన 16ఏళ్ల కెరీర్‌లో ఎన్నో రికార్డులు నమోదు చేశాడు. వన్డే చరిత్రలో మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు రోహిత్. 2014లో శ్రీలంకతో జరిగిన వన్డేలో అత్యధిక స్కోర్(264) చేసి రికార్డు సృష్టించాడు. 2019 వన్డే ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో ఐదు సెంచరీలు సహా అత్యధిక సెంచరీలు(7) సాధించాడు. 241 ఇన్నింగ్స్‌లోనే 10వేల పరుగుల మార్క్‌ని అందుకున్న రెండో ఆటగాడిగా నిలిచాడు రోహిత్. కాగా నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్ట్‌కు రోహిత్ అందుబాటులో ఉండకపోవచ్చనే వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే.

# టీసీఎస్ లాభం 11,909 కోట్లు

## క్యూ2లో 5 శాతం పెరిగిన ప్రాఫిట్

## రూ.10 డివిడెండ్ ప్రకటించిన సంస్థ

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.11,909 కోట్ల నికర లాభాన్ని గడించింది. మార్జిన్లు తగ్గుముఖం పట్టడంతో లాభాల్లో వృద్ధి సింగిల్ డిజిట్‌కు పరిమితమైందని పేర్కొంది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.11,342 కోట్ల లాభంతో పోలిస్తే 4.99 శాతం వృద్ధిని కనబరుచగా..జూన్ త్రైమాసికంలో వచ్చిన రూ.12,040 కోట్ల లాభంతో పోలిస్తే తగ్గుముఖం పట్టింది. 2023-24 రెండో త్రైమాసికంలో రూ.60,698 కోట్లుగా నమోదైన కంపెనీ ఆదాయం గత త్రైమాసికానికిగాను 7.06 శాతం వృద్ధితో రూ.64,988 కోట్లకు ఎగబాకినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. గత కొన్ని త్రైమాసికాలుగు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఈ త్రైమాసికంలోనూ కొనసాగాయని టీసీఎస్ సీఈవో, ఎండీ కే కృతివాసన్ తెలిపారు. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలు రికవరీ బాట పట్టాయని, గత త్రైమాసికంలో స్వల్ప వృద్ధిని నమోదు చేసుకున్నాయన్నారు. మరోవైపు, రూపాయి ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.10 మధ్యంతర డివిడెండ్‌ను ప్రతిపాదించింది. ఈ ఏడాది డివిడెండ్ ప్రకటించడం ఇది రెండోసారి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## అదానీని దాటేసిన అంబానీ.. మళ్లీ దేశీయ శ్రీమంతుడిగా ముకేశ్

### 108 బిలియన్ డాలర్లతో దేశీయ శ్రీమంతుడు


### ఫోర్బ్స్ సంపన్నుల జాబితా విడుదల

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మళ్లీ దేశీయ శ్రీమంతుడిగా అవతరించారు. 119.5 బిలియన్ డాలర్ల సంపదతో దేశీయ కుబేరుల జాబితాలో తొలి స్థానం దక్కించుకున్నారని ప్రస్తుత సంవత్సరానికిగాను ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గతేడాదికాలంలో ముకేశ్ సంపాదన 27.5 బిలియన్ డాలర్లు పెరిగి 119.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు తెలిపింది. ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన 13వ స్థానంలో ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో గౌతమ్ అదానీ నిలిచారు. గడిచిన ఏడాదికాలంలో గౌతమ్ అదానీ సంపద 48 బిలియన్ డాలర్లు పెరిగి 116 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. దేశీయ 100 మంది శ్రీమంతులు సంపద విలువ 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2023లో 799 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద 40 శాతం అధికమై ట్రిలియన్ డాలర్లు అధిగమించింది. స్టాక్ మార్కెట్లు పుంజుకోవడం ఇందుకు కారణమని పేర్కొంది.

### జాబితాలోకి పార్థసారథి రెడ్డి

ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన జాబితాలోకి కొత్తగా ఇద్దరు తెలుగువాళ్లు ప్రవేశించారు. వీరిలో హెటిరో గ్రూపు ఫౌండర్ బీ పార్థ సారథి రెడ్డి ఉన్నారు. 3.85 బిలియన్ డాలర్ల సంపదతో 81వ స్థానంలో ఉన్నారు. అలాగే బయోలాజిక్ ఈ అధినేత మహిమా దాట్లా 3.3 బిలియన్ డాలర్లతో 100వ స్థానంలో నిలిచారు.



# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. ఉదయం భారీ లాభాలతో మొదలైన సూచీలు.. ఆ తర్వాత స్వల్పంగా దిగజారాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే ఉదయం సెన్సెక్స్ 81,832.66 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,538.94 పాయింట్లను పడిపోయిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,002.84 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 144.30 పాయింట్ల లాభంతో 81,611.41 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 16.50పాయింట్లు పెరిగి.. 24,998.45 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,152 షేర్లు పెరగ్గా.. మరో 1,585 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్, మారుతీ సుజుకీ, పవర్ గ్రిడ్ కార్ప్ లాభపడ్డాయి. సిప్లా, ట్రెంట్, టెక్ మహీంద్రా, సన్ ఫార్మా, హీరో మోటోకార్ప్ నష్టపోయాయి. సెక్టోరల్‌లో ఐటీ ఇండెక్స్ ఒక శాతం, ఫార్మా ఇండెక్స్ 2శాతం, రియాల్టీ ఇండెక్స్ 0.4 శాతం తగ్గుముఖం పట్టాయి. బ్యాంక్ ఇండెక్స్ ఒకశాతం, పవర్ ఇండెక్స్ 0.7శాతం, మెటల్స్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పతనం కాగా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4శాతం పెరిగింది.

# దుర్గాదేవి ఉత్సవ వేడుకలకు రూ. 20వేలు విరాళం- జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జల శివారెడ్డి



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం సన్నిధిలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారు. శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జల శివారెడ్డి అమ్మవారి పూజా కార్యక్రమాలకు, ఉత్సవ వేడుకలకు రూ.20 వేలు విరాళంగా అందజేశారు. అమ్మవారికి ప్రతి నిత్యం పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అమ్మవారి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు...

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బచ్చన్నపేట మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు... కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి మండల కేంద్రంలో మాట్లాడుతూ... బచ్చన్నపేట పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు నాయకులకు కార్యకర్తలకు దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అదేవిధంగా ప్రజలతోపాటు రైతులు పాడిపంటలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ దేవుని కోరుకున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, వేముల వెంకటేష్ గౌడ్, గుర్రపు బాలరాజు, అల్వాల ఎల్లయ్య, దాచేపల్లినర్సింగరావు, గంధ మల్ల కిష్టయ్య, దేవరకొండ రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, కుమ్మరి సత్తయ్య, పర్వతం ఉప్పలయ్య, కూరాకుల రవి, మంగళంపల్లి కృష్ణమూర్తి, కర్రే లక్ష్మయ్య, అవధూత శ్రీనివాస్, సూత్రమె రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిస్తున్న కనకదుర్గాదేవి


### భక్తి భావంతో పరవశించిపోతున్న గరిడేపల్లి గ్రామం

**గరిడేపల్లి అక్షిత .**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో రోజురోజుకు భక్తి భావం పెరిగిపోతుంది. శుక్రవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న పది ఉత్సవ విగ్రహాల వద్ద కూడా మహిషాసురమర్ధిని అవతారంలో దుర్గాదేవి దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ అవతారం లో అమ్మవారు మహిషాసురుడిని సంహరించి ధర్మాన్ని స్థాపించిన విజయాన్ని సూచిస్తుంది.నవరాత్రి తొమ్మిదవ రోజు దుర్గాదేవిని మహిషాసురమర్ధిని రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. గత దశాబ్ది కాలంలో జిల్లాలోనే ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ఒక గరిడేపల్లి మండల కేంద్రంలోనే 10 ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించడం జరిగింది. నవరాత్రులలో దుర్గాదేవి పూజలు అదృష్టం కలిసి వస్తుందని నమ్మకం భక్తులలో నానాటికి పెరిగిపోతుంది. అంతేకాకుండా ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా పడి వాతావరణం అనుకూలించడంతో రైతులలో కూడా ఆ దుర్గాదేవి అనుగ్రహం వల్లనే వాతావరణం అనుకూలించింది అనే నమ్మకం పెరిగింది. ప్రతి ఒక్క దుర్గాదేవి మండపాల వద్ద పగలు రాత్రి తేడా లేకుండా ఆడ మగ తేడా లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా పేద ధనిక అనే వ్యత్యాసం లేకుండా భక్తి భావంతో అందరూ సమిష్టిగా పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కొన్ని ఉత్సవ కమిటీలలో విగ్రహాలను కొంతమంది ఇస్తున్నారు. మరి కొంతమంది లడ్డూలను, ఇంకొంతమంది స్టేజి అలంకరణలను విరాళాలుగా సమర్పించుకోవడం జరుగుతుంది. కొన్నిచోట్ల అన్నప్రసాద వితరణ కూడా దాతల సహకారంతో నిర్వహించడం జరుగుతుంది. ఇదేవిధంగా భక్తి భావం ఏర్పడితే ముందు ముందు గణపతి ఉత్సవాలలో మాదిరిగా ఒక గ్రామంలోనే 20 నుండి 30 ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించడం జరిగే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. భక్తులలో భక్తి భావం రోజురోజుకు పెరుగుతున్నట్లు అర్థమవుతుంది. ఈ కార్యక్రమంలో అర్చకులు, భవానీ దీక్ష స్వాములు, మహిళలు, భక్తులు, పాల్గొన్నారు.









# గొప్ప పేద లాంటి బేధాలు లేకుండా చేయడమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం

### ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన రాజగోపాల్ రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అధికారులు ఇది స్కూల్ కాదు దేవాలయం మండలానికి ఆరు పాఠశాలల చొప్పున 50 పాఠశాలలు కట్టించే బాధ్యత నాది అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారుఅభివృద్ధి విషయంలో తెలంగాణ మొత్తం వచ్చి మునుగోడు ను చూసి వెళ్లాలి అన్నారు గత పాలకుల వలన మునుగోడు నియోజకవర్గంలో విద్యా వైద్య విషయంలో నిర్లక్ష్యం జరిగింది దానిని సరి చేయాల్సిన బాధ్యత నాతోపాటు మీ అందరి పైన ఉంది అన్నారు తెలంగాణ మొత్తం మాట్లాడుకుంటున్నారు 119 మంది ఎమ్మెల్యేలలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా బెల్ట్ షాపులు మూసి వేయలేదని మునుగోడు ఎమ్మెల్యే తప్ప ఏ ఎమ్మెల్యే కూడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని అనుకుంటున్నారని అన్నారుమీ గ్రామాల అభివృద్ధి జరగాలంటే విద్య వైద్యం వికసించాలంటే ప్రజలందరూ బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి ప్రజలకు తెలియజేశారుగతంలో కులమత బేధాలు లేకుండా అందరూ ఒకే చోట చదువుకున్నాం మళ్లీ ఇప్పుడు అదే పద్ధతిలో ఈ కొత్త స్కూల్స్ ప్రారంభిస్తున్నాం కులమత బేధాలు తారతమ్యాలు హెచ్చుతగ్గులు గొప్ప పేద లాంటివి ఏవి ఉండకుండా చేయాలి





అంటే ఇటువంటి స్కూల్స్ రావాలి కులం లేదు మతం లేదు మనమంతా ఒక్కటే మానవత్వం తో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు స్కూలు మంజూరు చేసినందుకు మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలుమునుగోడు ప్రజలకు రావలసిన హక్కుల విషయంలో నిధుల విషయంలో అభివృద్ధి విషయంలో ఏ త్యాగానికైనా ఏ పోరాటానికైనా సిద్ధమే రాజీ పడేది లేదు 2018లో అతిరథ మహారదులు ఓడిపోయినప్పటికీ మునుగోడు ప్రజలు నన్ను గెలిపించారు మునుగోడు అభివృద్ధి కోసం అసెంబ్లీలో అహర్నిశలు కొట్లాడిన నా రాజీనామాతో ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజల కాల దగ్గరికి తీసుకొస్తే 600 కోట్ల రూపాయల నిధులు వచ్చాయి మునుగోడు అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ఆలోచన చేస్తున్న 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం విద్య వైద్యాన్ని ప్రైవేటు పాలు చేసింది కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోదరులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రాజెక్టుల విషయంలో అభివృద్ధిలో రాజీ పడడం లేదు త్వరలోనే ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం బ్రాహ్మణ వెల్లంల శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లాకు అన్యాయం జరిగింది

**పూర్ణచంద్రరావు అడిషనల్ కలెక్టర్ కామెంట్స్....**

ఒక ప్రాథమిక పాఠశాల ఉంటే నే గగనం అనే ఈ కుగ్రామానికి ఒక గొప్ప పాఠశాలను తీసుకురావడం అంత సులువు కాదు..నిన్న సాయంత్రం ఐదు గంటల వరకు కూడా మాకు ఈ స్కూలు మంజూర అయిందన్న విషయం తెలియదు... నేను అధికారిని అయినప్పటికీ మీ కృషికి కృతజ్ఞతలు ఇలాంటి కార్యక్రమం చేసే ఆశీర్వచనం భగవంతుడు అందరికీ కల్పించాలన్నారువిద్య ద్వారా మేము ఈ సీట్లో కూర్చున్నాము విద్య ద్వారానే సమాజం ముందుకు వెళుతుంది రాబోయే కాలంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఎడ్యుకేషన్ ఇక్కడ లభిస్తుంది ధీమా వ్యక్తం చేశారు.

# పారిశ్రామికవేత్తముద్దుబిడ్డ దేశభక్తి కలిగిన వ్యక్తి రతన్ టాటా కి పూలమాలతో ఘన నివాళులు





**అక్షిత న్యూస్ అనంతగిరి**

మండల పరిధిలోని వాయిల సీంగారం గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త భారతదేశ ముద్దుబిడ్డ దేశభక్తి కలిగిన వ్యక్తి రతన్ టాటా కి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు రతన్ టాటా ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భరతజాతి గర్వించదగ్గ వ్యక్తి రతన్ టాటా అని ఉప్పు నుండి ఉక్కు వరకు టీ నుండి ట్రక్కు వరకు ప్రముఖమైన వస్తు తయారీలో నాణ్యమైన వస్తువులను సమాజానికి అందించిన ఘనత టాటా దక్కిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ ముఖద్వారమైన కోదాడ నియోజకవర్గంలో రతన్ టాటా విగ్రహా ఏర్పాటు కావాల్సిన ఖర్చులను భరిస్తానని ఇట్టి విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి శాసనసభ్యురాలు పద్మావతి సహాయ సహకారాలు అందించి విగ్రహా ఏర్పాటు కావలసిన స్థలాన్ని కేటాయించాలని విగ్రహా ఏర్పాటుకు స్థానిక నాయకులంతా సమన్వయంతో కలిసి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో కొల్లు సుబ్బారావు పగిడి రామారావు బొర్రా నవీన్ చుండూరు కృష్ణారావు గద్ద రఘుపతి అల్లు నాగేశ్వర రావు జంగిలి వెంకటేశ్వర్లు,చుండూరు నారాయణ తదితరలు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా... ఆరు నెలలుగా జీతాలు రావట్లేదని కలెక్టర్కు వినతి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా కేంద్రం చంపక్ హిల్స్ హాస్పిటల్ వద్ద అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా... 6 నెలలుగా జీతాలు రావట్లేదని రోడ్డెక్కిన ఎంసీహెచ్ హాస్పిటల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు... జనగామ ఎంసీహెచ్ హాస్పిటల్లోని ఆల్ సర్వీస్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదు.పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నామని, దసరా పండుగకి కనీసం ఒక నెల జీతం కూడా చెల్లించలేదని రోడ్డెక్కిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు.అధికారులు స్పందించి వెంటనే కాంట్రాక్టర్ను మార్చాలని.. ప్రతి నెల అయిదవ తారీఖున జీతం వచ్చేలా చూడాలని... జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేసిన హాస్పిటల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు.

# 14 న నాగులచెర్వు సర్వే

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలం నాగులచెరువు సర్వేను ఈ నెల 14న ఉదయం 8 గంటలకు నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ రెవిన్యూ. నీటిపారుదల, ల్యాండ్ సర్వే అధికారులను ఈ నెల 10న ఆదేశించారు. దామరచర్లకు చెందిన దీరావత్ శ్రీను లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఈ మేరకు ఆదేశించడంతో సబ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదు దారుడి సమక్షంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిర్యాలగూడ, దామరచర్ల తహసీల్దార్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ నల్లగొండ సంయుక్తంగా సర్వే నిర్వహించాలని అదే రోజు సాయంత్రం జిల్లా కలెక్టర్ కు నివేదించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ నెల 18న లోకాయుక్త ముందు సర్వే వివరాలు సమర్పించాల్సి ఉంటుందని అందుకు తగిన విధంగా సర్వే నిర్వహించాలని కోరారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేత..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిధి గాగిల్లాపూర్ లో శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా భవాని మాత యూత్ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని సందర్శించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అనంతరం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుంటి నాగరాజు, నాయకులు మోర అశోక్, శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య ముదిరాజ్, సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, మోర హరీష్, శ్రవణ్ ముదిరాజ్, మరియు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బనుక శివరాజ్ యాదవ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**




జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనగామ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి అత్యంత సన్నిహితులైన బనక శివరాజ్ యాదవ్ నియమింపబడ్డారు... జనగామ జిల్లా, జనగామ మండలం శామీర్ పేట గ్రామానికి చెందిన బనుకశివరాజ్ యాదవ్ మొదటి నుండి ఎన్ఎస్ఈఐ, యువజన కాంగ్రెస్ విభాగంలో పనిచేస్తూ... కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ సేవలందించారు... ప్రస్తుతం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా ఉన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్లు... పోటీ పడ్డప్పటికీ కొమ్మూరు ప్రతాపరెడ్డి తనకు అత్యంత నమ్మకస్తుడైన బనక శివరాజ్ యాదవ్ పేరు సిఫారసు చేసి... అందరి చేత ఒప్పించి శివరాజ్ యాదవ్ కు పదవి ఇప్పించుకున్నారు. శివరాజ్ యాదవ్ తో పాటు మరో 13 మందిని డైరెక్టర్లు గా నామినేట్ చేశారు.

## ఉట్టి పగలగొట్టే క్రీడలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

చింతలపాలెం మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా ట్యాంక్ బజార్ యువకులు పెద్దలు అందరూ కలిసి వినోదాన్ని పంచుటకు ఉట్టి కొట్టే క్రీడను నిర్వహించి ఉట్టి పగలగొట్టిన యువకులకు బహుమతులు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద మహిళలు అందరూ కలిసి ఉత్సాహంగా పాల్గొని వినోదాన్ని పొందడం జరిగింది .



హైదరాబాద్
శనివారం, 12 అక్టోబర్ 2024

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

www.aakshitha.com

సినిమా
CINEMA




# మళ్లీ తెరపైకి పూర్ణా మార్కెట్

అక్కినేని నాగార్జున హీరోగా నటించిన శివమణి సినిమాలో వచ్చే పూర్ణా మార్కెట్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే చాలా రోజుల తర్వాత పూర్ణా మార్కెట్‌ను సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి చూడబోతున్నారు టాలీవుడ్ సినీ జనాలు. ఇంతకీ ఎలా అనే కదా మీ డౌటు. వరుణ్ తేజ్ నటిస్తోన్న మట్కా సినిమా కోసం వింటేజ్ వైజాగ్ బ్యాక్ డ్రాప్‌లో పూర్ణా మార్కెట్ (ప్రస్తుతం లేదు)తోపాటు పలు ప్రాంతాలను రీక్రియేట్ చేశారు. పూర్ణా మార్కెట్.. మట్కా.. బిహైండ్ ది గేమ్.. యాక్ట్ 1 అంటూ మేకర్స్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. పూర్ణా మార్కెట్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. మట్కా కోసం మేకర్స్ ఇప్పటికే 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్ రీక్రియేషన్‌కు సంబంధించి లాంచ్ చేసిన స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వంలో పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ.. వరుణ్ తేజ్ సూట్‌లో సూపర్ స్టైలిష్‌గా సిగరెట్ తాగుతూ.. మెట్లు దిగుతున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు.




# వీడ్కోలు మిత్రమా..!

## రతన్ టాటా మాజీ ప్రేయసీ, బాలీవుడ్ నటీ సిమి గరెవాల్

దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. రతన్ టాటా మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రతన్ టాటా మరణం పట్ల ఆయన మాజీ ప్రేయసి, బాలీవుడ్ నటి సిమి గరెవాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ఇక లేరని అంటున్నారు. ఆ లోటు భరించడం చాలా కష్టం.. వీడ్కోలు మిత్రమా' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటి అయిన సిమి గరెవాల్ గతంలో రతన్ టాటాతో ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రతన్ టాటాతో సన్నిహితంగా మెలిగినట్లు తెలిపారు. ఆ తర్వాత విడిపోయామని, అప్పటి నుంచి మంచి స్నేహితులుగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగు సార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో..చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించలేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు.



# స్మోకింగ్ చేస్తూ కెమెరాకు చిక్కిన విష్ణుప్రియ

బిగబాస్ తెలుగు సీజన్ 8 అనుకున్న విధంగానే రోజుకో మలుపు తిరుగుతూ ఉంది. సెప్టెంబర్ 1న మొదలైన ఈ రియాలిటీ షోకు వచ్చిన 14 మందిలో ఆరుగురు ఎలిమినేట్ అయి ఇంటికి వెళ్లిపోయారు. ఆపై అంతకుముందు సీజన్‌లలో పాల్గొన్న వారు 8 మంది కొత్తగా వైల్డ్ కార్డ్ ద్వారా ఎంట్రీ ఇవ్వడంతో హౌజ్ ఇప్పుడు కంటెస్టెంట్స్‌తో కలకలలాడుతుంది. వాళ్లు రాగానే ఎలిమినేషన్ జరగడం రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం కూడా జరిగిపోయి మళ్లీ అంతా నార్మల్ గేమ్‌కు వచ్చారు. అయితే ముఖ్యంగా ఈ సమయంలోనే హౌజ్‌లోని మెంబర్స్ నడవడికను బిగ్‌బాస్ యావత్ రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతోంది. ఇక కంటెస్టెంట్స్ తమ ఓపికను,అలవాట్లను కంట్రోల్ చేసుకోలేక తమ వాస్తవ ప్రవర్తనతో అడ్డంగా బుక్ అవుతున్నారు. రెండు వారాల క్రితం ఇద్దరు మేల్, ఫిమేల్ కంటెస్టెంట్స్ మధ్య ఏదో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో రచ్చ కాగా తాజాగా విష్ణుప్రియ ఆ లిస్టులో చేరింది. ప్రస్తుతం ఈ సీజన్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్, ప్రజల్లో గుర్తింపు ఉన్న యాంకర్ విష్ణుప్రియ పొగ తాగుతూ కెమెరాలకు చిక్కింది. ఇటీవల హౌజ్‌లోకి వచ్చిన అనంతరం ఓ ఎపిసోడ్‌లో నిఖిల్ మణికంఠను అమాంతం ఎత్తుకెళ్లి స్విమ్మింగ్ ఫూల్ పడేస్తున్న సమయంలో బ్యాగ్రౌండ్‌లో ఉన్న స్మోకింగ్ జోన్‌లో విష్ణుప్రియ సిగరెట్ తాగుతూ కనిపించింది. అయితే, అక్కడున్నది సీత అని కొందరు డౌట్ పడినప్పటికీ ఆరోజు ఎపిసోడ్‌లో విష్ణుప్రియ ధరించిన బ్లాక్ అండ్ వైట్ బుల్లి గౌను బట్టి అక్కడున్నది విష్ణ ప్రియనే అని నిర్ధారణ చేస్తున్నారు.



# ఓటీటీ ప్లాట్‌ఫాంపైకి వెట్టైయాన్

తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన చిత్రం వెట్టైయాన్. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. వెట్టైయాన్ మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా ఇప్పుడిక డిజిటల్ ప్లాట్‌ఫాంకు సంబంధించిన వార్త బయటకు వచ్చింది. వెట్టైయాన్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్ దక్కించుకున్నట్టు సమాచారం. అయితే ప్రీమియర్ తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీలో దుషారా విజయన్, రితికా సింగ్ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. ఫహద్ ఫాసిల్, మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ తెరకెక్కించారు. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ దేశంలో ఆడపిల్లలకు భద్రత లేదు.. కానీ పోరంబోకులకు బాగా భద్రత ఉందంటూ బాధితురాలికి న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్న సన్నివేశాలతో షురూ అయిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.



# వార్2కి తారక్ రెడీ

తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్‌తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారట ఫిల్మ్ మేకర్స్. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. ఇంతకీ అదేంటంటే..వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడిగా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

## దసరా శుభాకాంక్షలు..మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మనిషి తనలోని చెడు మీద నిత్యపోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందని కేసీఆర్ తెలిపారు.దసరా నాడు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి, షమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం, గొప్ప భారతీయ సాంస్కృతిక ఆచారమని కేసీఆర్ పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానమున్నదని అన్నారు.అలాయ్ బలాయి తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం ఫరిడ విల్లుతుందని కేసీఆర్ అన్నారు. ప్రజలు తాము నిర్వర్తించే వృత్తులకు సంబంధించిన ఉత్పత్తి పరికరాలను, వినియోగించే వాహనాలను ఆయుధ పూజ చేసి గౌరవించుకునే గొప్ప సంప్రదాయం దసరా ప్రత్యేకతగా కేసీఆర్ పేర్కొన్నారు.పాలపిట్టను రాష్ట్ర పక్షిగా, జమ్మి చెట్టును రాష్ట్ర వృక్షంగా గుర్తించడంతో పాటు దసరా పండుగ విశిష్టతను చాటే దిశగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో పలు కార్యక్రమాలు చేపట్టిందని కేసీఆర్ గుర్తుచేశారు.తాము ఎంచుకున్న సమున్నత లక్ష్యాలను చేరుకుని విజయం సాధించేలా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని దసరా సందర్భంగా కేసీఆర్ ప్రార్థించారు.

# కనకదుర్గమ్మ మండపం వద్ద మహా అన్నప్రసాదం



చేర్యాల అక్టోబర్ 11 అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దేవి శరణాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం కనకదుర్గమ్మ మండపం వద్ద దేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో కుంకుమ అర్చన నిర్వహించి అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవి యూత్ సభ్యులు, భక్తులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు...



జనగామ, అక్షిత ప్రతినిధి:

బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచాల వెంకటయ్య మృతితో పాటు ఇటీవల పస్తం పోచయ్య, భార్య మృతి చెందగా ఇరువురి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పలు కుటుంబాలను పరామర్శించి. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు... ఆయనతోపాటు పార్టీ నాయకులు జంగిటి విద్యానాథ, అల్వాల ఎల్లయ్య, దిడ్డిగా రమేష్, గుర్రపు బాలరాజు, దేవరకొండ రమేష్, అవధూత శ్రీనివాస్, వల్లాల సత్యనారాయణ, సూత్రమె రమేష్, గణపురం నగేష్, మల్లేష్, ఎల్లయ్య, చింతల కరుణాకర్, రవి పాల్గొన్నారు.

# దుర్గామాత దీవెనలు అందరిపై ఉండాలి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలోని దుర్గామాత సన్నిధిలో ఇమ్మడి చైతన్య జితేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దుర్గామాత దీవెనలు ప్రజలందరి పై ఉండి రైతులు...అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు మంచిగా పండాలని, వారు ఆ దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు... యువకులు...మహిళలు పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహానికి, ఐక్యతకు దోహదం





## రామాలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

గ్రామస్థాయి క్రీడలు ఐక్యతకు దోహదపడతాయని ప్రముఖ రైస్ మిల్లర్, చిల్లాపురం రామాలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సహజంగా ఆటగాళ్లలో కలుపుగోలుతనం అధికంగా ఉంటుందని ఈ అంశం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపకరిస్తుందని ఆయన అన్నారు. శుక్ర, శనివారం పాల్గొనే క్రీడాకారులను ఆయన అభినందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఏదైనా స్నేహపూర్వకంగా స్వీకరించాలన్నారు. క్రీడలకు మోదల చిన్న మల్లయ్య, మల్లికంటి గోవింద్ , జానుపాటి కృష్ణంరాజు, మోదల శేఖర్ ల సహకారంతో నిర్వహిస్తున్న క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లికంటి రేణుబాబు, కంచనపల్లి శ్రీనివాస్, సజ్జల నర్సిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ నాయకులు బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, అనుముల స్వరూప్, జానపాటి కరుణాకర్, గంగరాజు, బండ రవి, కొల్లి స్వరూప్ రెడ్డి పాల్గొన్నారు.

# టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా

## బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో ఊహాగానాలకు చెక్

ముంబై, అక్షిత ప్రతినిధి:

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. నోయల్ రతన్ టాటాకు వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కే అత్యధికంగా 66శాతం వాటా ఉంది. అందువల్ల టాటా టస్ట్÷–సక్రు ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ.. నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం. 1991లో రతన్ టాటాకు టాటా గ్రూప్ బాధ్యతలు అప్పగించారు. అప్పుడే ఆయన టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి చేపట్టారు. టాటా గ్రూప్‌లోని రిటైల్ కంపెనీ ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా / టాటా స్టీల్, టైటన్‌లకు వైస్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రెంట్ హయాంలో సాధించిన విజయాలు సర్వత్రా ప్రశంసలు అందుకున్నాయి. ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.2.93 లక్షల కోట్లకు చేరుకుంది. నోయెల్ టాటా ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో కంపెనీ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు పెరిగింది.

# జిఎస్టీ స్కామ్‌లో ఇడి రంగ ప్రవేశం

## మాజీ సిఎస్ సోమేశ్, తదితరులపై అనుమానం

హైదరాబాద్,

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కాం కేసులోకి ఈడీ రంగంప్రవేశం చేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్ పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో రూ.46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, ఐజీఎస్టీ, సెస్ తదితరాలకు సంబంధించి చోటు చేసుకున్న ఈ గోల్‌మాల్‌లో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నిందితులుగా ఉన్నట్టు తేలింది. సోమేశ్ కుమార్ కనుసన్నల్లోనే స్కాం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈడీ విచారణలో ఎవరెవరు బయటికి వస్తారన్నది ఆసక్తికరంగా మారింది.త ప్రభుత్వ హయాంలో బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ ఆడిట్‌లో గుర్తించింది. ఈ కేసులో వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. 70 కంపెనీల ఐజీఎస్టీ చెల్లింపుల్లో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజీఎస్టీ కింద రూ.1000 కోట్ల మేర అక్రమంగా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ బదిలీ చేసినట్లు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ ఆడిట్లో తేలింది. దీనిపై ఆ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రాథమికగా విచారించిన సీసీఎస్ పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్‌వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఏ శివరామప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, జీఎస్టీ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీని ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా చేర్చారు. ఈ కేసులో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ ఏ5గా ఉన్నారు. ఇది వందల కోట్ల వ్యవహారం కాదని, మొత్తం స్కామ్ రూ.వేల కోట్లలో ఉంటుందని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చి సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీకి అప్పగించింది. దేశవ్యాప్తంగా 220 కన్నా ఎక్కువ కంపెనీలు నకిలీ బిల్లులు సృష్టించి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పొందాయని ఈడీ భావిస్తోంది. ఇందులో తెలంగాణకు చెందినవి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఇటీవలే అహ్మదాబాద్?లో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక జర్నలిస్టు కూడా ఉండటం గమనార్హం. ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం జరిగిందని భావించిన ఇడి ఈ వ్యవహారంలోకి ఎంట్రీ ఇచ్చింది.

# ప్రపంచంతో తెలంగాణ బిడ్డలు పోటీపడేలా విద్య

## ఎంత ఖర్చయినా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదు

### రఘునాథపాలెంలో స్కూల్ శంకుస్థాపనలో మంత్రి తుమ్మల

ఖమ్మం, అక్షిత ప్రతినిధి:

ప్రపంచంతో తెలంగాణ బిడ్డలు పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్'కు శ్రీకారం చుట్టారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంత ఖర్చయినా సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో నాణ్యమైన విద్య అందించేందుకు ఈ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి తుమ్మల శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'ఒక్కో పాఠశాలకు రూ.350కోట్ల వరకూ ఖర్చు చేసి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నాం. మె?దటి విడత కింద నేడు 28 నియోజకవర్గాల్లో రూ.5వేల కోట్లతో పాఠశాలలకు శంకుస్థాపన చేశాం. రఘునాథపాలెం వద్ద అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన స్వామినారాయణ ట్రష్టు స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తోపాటు స్వామి నారాయణ ట్రస్ట్ స్కూల్ వల్ల మండల ఖ్యాతి పెరుగుతుంది. ఖమ్మం నగరంలో రానున్న రోజుల్లో ఇస్కాన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేస్తాం అన్నారు. పేదరికం నుంచి ప్రజలు శాశ్వతంగా బయటపడాలంటే మణులు, మాణిక్యాలు అవసరం లేదు. ఒక్క విద్య ఉంటే చాలు. మన దేశ బలం మనకున్న యువతే. ఇటీవల వారు గంజాయి మహమ్మారికి అలవాటు పడుతున్నారు. పిల్లలపై పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. డ్రగ్స్ బాధిత కుంటుంబాల కడుపుకోత తీర్చలేనిది. గంజాయి, డ్రగ్స్‌పై సీఎం రేవంత్ సర్కార్ ఉక్కుపాదం మోపుతోంది. ఇందిరమ్మ రాజ్యంతోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని ముందే చెప్పాం. రూ.18వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశాం. రెండు లక్షలపైన రుణం ఉన్న రైతులకూ మాఫీ చేస్తాం. పిల్లల చదువు, రైతులకు భరోసాతో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన సాగుతోందని అన్నారు.

# నటుడు షియాజీ షిండే రాజకీయ రంగప్రవేశం

## అజిత్ పవార్ వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



ముంబై, అక్షిత ప్రతినిధి:

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడటంతో అక్కడ కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అన్ని పార్టీలు చేరికలకు తెరలేపాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోటామోటా నాయకులు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి మారుతున్నారు. ఈ క్రమంలో తాజాగా విలక్షణ నటుడు షియాజీ షిండే రాజకీయ రంగప్రవేశం చేశారు. శుక్రవారం ఆయన అజిత్ పవార్ వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అజిత్ పవార్ స్వయంగా కండువా కప్పి షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అజిత్ పవార్ వర్గం ఎన్సీపీ సీనియర్ నేతలు అందరూ పాల్గొన్నారు. కాగా మహారాష్ట్రలో ఏడాది చివరికల్లా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2021 ఎన్నికల్లో శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా.. బీజేపీ శివసేన, ఎన్సీపీని చీల్చి ప్రభుత్వాన్ని కొలువుదీర్చింది.ఏక్‌నాథ్ షిండే శివసేన నుంచి 42 మంది ఎమ్మెల్యేలను చీల్చి బీజేపీ పంచెన చేరి ముఖ్యమంత్రి కాగా, అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి 8 మందిని చీల్చి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నాడు. బీజేపీ చీలిక నేతలకు పదవుల ఆశచూసి ప్రభుత్వంలో భాగస్వామి అయ్యింది. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల నాటికి రాజకీయ పరిణామాలు ఏ విధంగా మారుతాయనే విషయంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# దేవాలయాల్లో దొంగతనాలు

అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:

దేవాలయాలలో దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. మెదక్ జిల్లాలోని నాగిరెడ్డి పేట్, హవేలీ ఘనపూర్, చిన్న శంకరంపేట్, చేగుంటలోని ఆలయాల్లో గత నెలలో నాలుగు దొంగతనాలు జరిగాయని చెప్పారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు వేగవంతం చేశామని, చిన్న శంకరంపేట (మం) గవ్వలపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కొందరు అనుమానస్పదంగా టాటామంజా కారులో తప్పించుకొనే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. వారిని చాకచక్యంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. పట్టుబడిన ముఠాలో మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన అస్లాం, షేక్ ఇలియాస్, షేక్ సమీర్‌గా గుర్తించమని ఆ ముగ్గురు పాత నేరస్థులే అని ఎస్పీ తెలిపారు. అంతరాష్ట్ర ముఠా నుంచి మూడు సెల్ ఫోన్‌లు, ఒక కారు, ఐదు లక్షల 50 వేల రూపాయల విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నమని ఎస్పీ వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 12 అక్టోబర్ 2024 | పేజీలు : 8


## పూలే బీసీ విదేశీ విద్యానిధికి నిధులు విడుదల చేయాలి



వార్త 8లో

# పేద పిల్లలకు నాణ్యమైన విద్య

- కులమతాలకతీతంగా చోటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్
- రెసిడెన్షియల్ పాఠశాలలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్ని యల్ పాఠశాలలను కట్టిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.




## వాజేడు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శబరిష్



వార్త 8లో

## మహిశాసురమర్ధినిగా ... దుర్గా మాత




వార్త 8లో

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9వ రోజు శ్రీ మహిషాసురమర్దిని దేవి అవతారంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారు.అశ్వత్థామ పత్రంపై అమ్మవారి చిత్రం వేసిన కళ్ళెం.ధనోజ



# ప్రపంచ స్థాయి మానవ వనరుల తయారీ లక్ష్యంగా చర్యలు

-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి



వార్త 3లో

## మొల్కపట్నంలోనే ప్రజాపాలనకు పునాదులు



వార్త 8లో

# పేద పిల్లలకు నాణ్యమైన విద్య

## కులమతాలకతీతంగా చోటు
## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు
## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాలలను కట్టిస్తున్నదని రాష్ట్ర రోడ్లు,



భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గంధం వారి గూడెం వద్ద 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పైలన్ ఆవిష్కరించి ,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇంగ్లీష్ ,తెలుగు మీడియంలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యుంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతో పాటు ,అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. 5000 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని 28 నియోజకవర్గాలలో మొదటి విడతన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.నల్గొండలో చేపట్టిన ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని 8 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు .పేదవానికి చదువు చెప్పిస్తేనే కుటుంబంతో పాటు, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని, అందువల్ల పేదలందరూ తమ పిల్లలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. 25 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు .తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 70 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని ,త్వరలోనే మరికొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. రైతుల సంక్షేమంలో భాగంగా ఏకకాలంలో 2 లక్షల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల కన్నా మించి రుణాలు ఉన్నవారి రుణాలు కూడా త్వరలోనే మాఫీ చేయనున్నామని మంత్రి వెల్లడించారు. తెలంగాణలో పేదవారికి, రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడమే తన ధ్యేయమని అన్నారు. జిల్లాలో ఎస్ ఎల్ బి సి సొరంగం ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించేందుకు గాను, ఎస్ఎల్బీసీ టన్నల్ మిషన్ విడిభాగాలను అమెరికా నుంచి తెప్పించి ఏర్పాటు చేస్తున్నామని, ఎస్ ఎల్ బిసి ద్వారా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీలో నీరున్నప్పటికీ సైతం నల్గొండ జిల్లాకు సాగునీరు అందుతుందని తెలిపారు. గత సంవత్సరం కరువు కారణంగా జిల్లాలో పంటలు



పండలేదని, ఎస్ఎల్బీసీ పూర్తయితే రెండు సంవత్స రాలలో 4 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామని మంత్రి వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల ద్వారా నీరు వదిలినప్పటికీ కాలువలలో చెట్లు, ముళ్ళపొదలు, పూడిక కారణంగా చివరి వరకు సాగునీరు అందదన్న ఉద్దేశంతో తన సొంత నిధులు వెచ్చించి కాలువల్లో మరమ్మతులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కృష్ణా నీటితో జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల కాళ్ళ కడిగినప్పుడే తన కల నెరవేరుతుందని అన్నారు. బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీరు ఇచ్చేందుకు ఇటీవలే 25 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన మెడికల్ కళాశాల పూర్తి చేసేందుకు 45 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని, పనులు పూర్తయ్యాయని, నవంబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా అన్ని రకాల ఆపరేషన్లు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇండ్లు లేని పేదవారికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ,రానున్న నాలుగున్నర సంవత్సరాలు అందరికీ అందుబాటులో ఉండడమే కాకుండా ,అన్ని ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అందిస్తామని తెలిపారు. 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నామని, ప్రజలే తన ప్రాణమని. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు పేద విద్యార్థులకు ఒక గొప్ప వరం అని అన్నారు.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవచ్చు అని, 2014 ముందు నల్గొండలో ఎలాంటి అభివృద్ధిని చూడలేదని,రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 12 కోట్ల రూపాయల వ్యయంతో జూనియర్ కళాశాలను కట్టించడమే కాకుండా, 3 కోట్ల రూపాయలతో బొట్టు గూడా ఉన్నత పాఠశాల నిర్మాణానికి నిధులు ఇచ్చిన సంగతిని ఆయన గుర్తు చేశారు.ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ పిల్లలు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను, ప్రామాణిక విద్యను పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 20నుండి 25 ఎకరాల స్థలాన్ని కేటాయించి ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని, నల్గొండ జిల్లాలో నల్గొండ ,మునుగోడు నియోజకవర్గాలలో మొదటి విడతన ఈ పాఠశాలల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని వెల్లడించారు. పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టి చదివే స్తోమత ఉండదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ సూపరింటిండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, డిఈ గణేష్, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరయ్యారు.



# మృతురాలికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని బాల్ నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గుగులోత్ శీను నానమ్మ గుగులోత్ డాలి అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కారకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు భూక్య సమ్మయ్య యూత్ నాయకులు కోతి కళ్యాణ్ గణేష్,కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం నూతన కమిటీ ఎన్నిక

**వేములపల్లి అక్షితన్యూస్:**

మండలంలోని మొల్కపట్నం గ్రామంలో శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నూతన కమిటీని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మండల ఐద్వా నాయకులు అని రెడ్డి మాధవి, పొదిలి లక్ష్మమ్మ, సమక్షంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు అఘాయిత్యాలు జరుగుతుంటే అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు.నూతన కమిటీ అధ్యక్షురాలుగా బొమ్మగాని పద్మ ఉపాధ్యక్షురాలుగా వలమల్ల రుతమ్మ, కార్యదర్శిగా ఆదిముల్ల




ఇంద్ర,సహాయ కార్యదర్శిగా గురుజ నాగమ్మ, కోశాధికారిగా పాలకూరి సావిత్రి, లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.కమిటీ సభ్యులుగా వల్ల అంజమ్మ, జైరిపోతుల నాగమ్మ, సైదమ్మ, వలమల్ల జ్యోతి, వలమల్ల ఎల్లమ్మ, వలమల్ల రామచంద్రమ్మ,రామరాజు కాంతమ్మ, రేమిడాల ఉమా, గుడుగుంట్ల కళమ్మ రెమడాల సులోచన. లను ఎన్నుకోవడం జరిగింది.

# కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు.మద్దిరెడ్డి యుగంధర్ రెడ్డి.

కూకట్ పల్లి,అక్షిత ప్రతినిధి:
విజయాలను అందించి విజయదశమిగా కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దిరెడ్డి యుగంధర్ రెడ్డి.ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గ మాత ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ పాడిపంటలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విద్య ఉద్యోగాలలో ముందుకు రాణించాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచ స్థాయి మానవ వనరుల తయారీ లక్ష్యంగా చర్యలు

**-రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-అత్యాధునిక వసతులతో సుమారు 25 ఎకరాలలో స్కూల్ నిర్మాణం**

**-కుల,మత వర్గాంతరాలు లేని విద్యాలయం**

**-క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన**

**-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మన విద్యార్థులను ప్రపంచ స్థాయి మానవ వనరులుగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో సుమారు 25 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామం నుంచి తెలుగు ప్రజలందరికీ విజయదశమి/దసరాపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి నుంచి ప్రారంభించే మంచి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని నేడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల జీవితాలను సమూలంగా మార్చగలిగే విద్యా వ్యవస్థకు అధికంగా నిధులు కేటాయించాలని ప్రపంచంతో పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన సిలబస్, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని భవిష్యత్తులో ప్రపంచానికి మానవ వనరులను అందించాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రారంభించామని అన్నారు. సమాజాన్ని ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ వంటి కులాలకు మతాల పేరుతో విడదీయకుండా ఉమ్మడి కుటుంబంలా అందర్నీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే కార్యక్రమానికి నాంది పలికామని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు ఆలోచన వచ్చినప్పుడు, ఇది సాధ్యమేనా అని నవ్వుల పాలు అంశంగా ప్రతిపక్షాలు భావించాయని తమ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని బడ్జెట్లోనే స్పష్టంగా చెప్పిందని అన్నారు. విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ రెసిడెన్షియల్ పాఠశాలలకు గత సంవత్సరం కేటాయించింది కేవలం 73 కోట్లు మాత్రమేనని ప్రజా ప్రభుత్వం 5 వేల కోట్లు కేటాయించినప్పుడు ఇది అవుతుందా అని ఎగతాళి చేశారని సంకల్పం చిత్తశుద్ధి ఉంటే చేసే పని మంచిదైతే సాధ్యం కానిది ఏది లేదని 5 వేల కోట్ల రూపాయలు ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలకు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి నేడు దసరా సందర్భంగా ఒకే రోజు 28 పాఠశాలలకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించు కున్నామని అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించిన పాఠశాలలకు మొదటి విడతగా మంజూరు చేశామని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మధిర నియోజకవర్గంలోని లక్ష్మీ పురంలో తాను రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులందరూ తమ తమ నియోజక వర్గాలలో నేడు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ పాఠశాలలు పూర్తి చేసి పిల్లలు వీటిలో చదువుకునేలా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఈ పాఠశాలలు ఎలా ఉండాలి అనే అంశంపై ముఖ్యమంత్రి తాను మూడు నెలలుగా కసరత్తు చేస్తున్నామని ఏ స్థాయిలో ఉండాలి, ఎటువంటి సౌకర్యాలు ఉండాలి విద్యార్థులకు ఏం నేర్పాలి విద్యతో పాటు క్రీడలలో నైపుణ్యం కల్పించడం మొదలగు అంశాలు విపులంగా చర్చించామని అన్నారు. విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు ఈ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలకు పొందుపరిచిన తర్వాతనే భూమి పూజ చేస్తున్నామని అన్నారు. లక్ష్మీపురంలో స్థానిక పరిస్థితులు, స్థలం వివరాలు, గాలిలో తేమ గాలి ప్రవాహం వంటి అనేక అంశాలను స్టడీ చేసి సాంకేతికంగా డిజైన్ తయారు చేసామని తెలిపారు. విద్య అంటే కేవలం పాఠాలు చెప్పడం పాఠ్యాంశాలు తెలుసుకోవడం మాత్రమే కాదని విద్య మనల్ని సమగ్రంగా మార్చే అద్భుతమైన ఆయుధమని అన్నారు. ప్రపంచ విద్యావేత్తలు చెప్పిన విధంగా విద్య అంతిమ లక్ష్యం విముక్తి అని, ప్రపంచంలోనే అనేక అణగారిన పరిస్థితులకు పరిష్కారం సమాంతరాలను తగ్గించేందుకు విద్య ద్వారా మాత్రమే సాధించ వచ్చని అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో అన్ని వర్గాల వారికి అడ్మిషన్స్ ఇస్తామని అందరికీ కామన్ క్రీడా ప్రాంగణాలు ల్యాబ్, డైనింగ్ హాల్స్, వినోదం కోసం పనికి వచ్చే ఓపెన్ థియేటర్, క్రీడల కోసం క్రికెట్ ఫుట్ బాల్ స్టేడియం వంటి సౌకర్యాలు ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో ఇది కోల్పోయా మనే భావం చిన్న పిల్లల మనసులో పోకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కరెంట్ కిటీకి ఫర్నీచర్ తలుపులు వంటి కనీస అవసరాలు తీర్చలేదని 1100 కోట్లు కేటాయించి గ్రామాల్లో డ్వాక్రా మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా వాటిని బాగు చేశామని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరాను ప్రారంభించామని అన్నారు. విద్యా శాఖపై సంపూర్ణంగా రివ్యూ చేసి 21,419 ఉపాధ్యాయులకు ఒకేసారి పదోన్నతులు కల్పించామని, దీని ద్వారా వారిలో విశ్వాసం పెంచామని, 34 వేల పైగా టీచర్లను పారదర్శకంగా బదిలీ చేశామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కారం చేస్తూ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు మూసివేస్తారని అనుమానం ఉందని, పక్కా భవనాలు ఉన్న ఏ రెసిడెన్షియల్ స్కూల్ మూసి వేయడం జరగదని, కొత్తగా నిర్మించే పాఠశాలలకు భవన నిర్మాణం చేసి స్టాఫ్ కేటాయిస్తామని అన్నారు. కళ్యాణ మండపం, చిన్న, చిన్న షెడ్లలో ఉన్న పాఠశాల విద్యార్థులను ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల్లో భాగస్వామ్యం చేస్తామని అన్నారు. లక్ష్మీపురం చుట్టు పక్కల గ్రామాలు సమాజంలోని రుగ్మతులపై పోరాటం చేశారని స్వాతంత్ర్య పోరాటం, సాయుధ రైతాంగ పోరాటం పెద్ద ఎత్తున జరిగిందని అన్నారు. ప్రాణాలు సైతం త్యాగం చేసి ప్రజల కోసం పోరాడిన మహనీయులు పుట్టిన గ్రామాలుగా వీటిని గుర్తు చేసుకుంటున్నామని అన్నారు. అటువంటి మహనీయుల త్యాగాలు వృధా పోవద్దని, ఆ మహనీయులు నవ సమాజ నిర్మాణం కోసం పని చేశారని అన్నారు. సంపద సృష్టించి పేదల అభ్యున్నతికి ఖర్చు చేస్తామని, ప్రతి ఒక్కరూ ఎదగాలని, అన్ని వర్గాల ప్రజలు ఎదిగేందుకు కావలసిన నిర్ణయాలు తీసుకుంటామని, వీటిని అడ్డుకునేందుకు కొంతమంది విష ప్రయత్నం చేస్తున్నారని, వాటికి అడ్డుకట్ట వేసి ముందుకు పోదామని, అడ్డంకులకు భయపడి అభివృద్ధి ఆపుతామని ఎవరైనా అనుకుంటే పొరపాటు అని అన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని తాను 7 కిలోమీటర్లు నడిచి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని తాను పడిన ఇబ్బందులు ఎవరు పడవద్దనే సంకల్పంతో ప్రతి తల్లి కోరికలను దృష్టిలో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను పరిశీలించేందుకు అనేక మంది వస్తారని, వారి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పాతర్లపాడు నుంచి గోవిందాపురం 6 కి.మి. రోడ్డు 20 కోట్లతో రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం 6.8 కోట్లతో లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు రోడ్డు మంజూరు చేశామని అన్నారు. మాకు భేషజాలు శషభిషలు లేవని ప్రజలకు మంచి జరిగే ఏ విషయం పైనైనా సలహాలు అందిస్తే తప్పనిసరిగా పాటిస్తామని అన్నారు. మన రాష్ట్రం ప్రగతి శీలగా ఉండాలని కోరుకునే మేధావులు, విద్యా వంతులు ఈ పాఠశాలలను మెరుగ్గా నిర్వహించేందుకు సలహాలు సూచనలు అందించాలని ఉపముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఉప ముఖ్యమంత్రి రివ్యూ సమావేశం నిర్వహించి ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని విద్యార్థులలో ఎలా పెంచాలని చర్చించారని ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పనలో డిప్యూటీ ముఖ్యమంత్రి పాత్ర కీలకమైందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సీ ఎస్టీ బీసి మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన వస్తువులతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు. విద్యార్థులు చాలా మంది హైదరాబాద్ కు చదువు కునేందుకు వస్తారని ఇటువంటి పాఠశాలలు నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదని అన్నారు. మనం నిర్మించే పాఠశాలలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ఏ కులం ఏ వర్గం వారైనా మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుంటామని అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ద్వారా 3 వేలకు పైగా విద్యార్థులు ఒకే చోట విద్య అభ్యసిస్తారని తెలిపారు. విద్యతో పాటు ప్రపంచ క్రీడా సదుపాయాలు, సాంస్కృతిక కళల పెంపుదలకు అవకాశం ఉంటుందని అన్నారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరు పిల్లలు ఎదగాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వర రావు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు డిఇఓ సోమశేఖరశర్మ ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేలకొరిగిన వరి పంటలను పరిశీలించిన సిపిఎం బృందం

**వేములపల్లి అక్షితన్యూస్ :**

మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నేలకొరిగిన పంట పొలాలాలను శుక్రవారం సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
గురువారం సాయంత్రం అకాలంగా తుఫాను ప్రభావంతో వీచిన గాలివానకు ఉమ్మడి వేములపల్లి మండల వ్యాప్తంగా వరి పొలాలు నేలకొరిగాయి. వరి కంకులు పాల పోసుకునే దశలో పంటలు మరో 10-15 రోజులలో కోతకు వచ్చే సమయంలో పొలాలు నేలకొరగడంతో వేలాది ఎకరాలలో పంటలువర్షం నీటిలో మునిగి వరి కంకులు పాచి మురిగి పోయేటందుకు ఎక్కువ అవకాశం ఉందని దీంతో సగానికి పైగా పంట చేతికి రాని పరిస్థితి దాపూరించింది. మిగతా పంటను రక్షించుకునేందుకు వరికట్టలు కట్టించడానికి ప్రస్తుత కూలి రేట్లతో పండిన పంట కూలీలకు పెట్టుబడికి సరిపోయే పరిస్థితి లేదని దీంతో రైతుల పరిస్థితి ఆగం ఆగంగా ఉంది. సగంపంటైన చేతికి వస్తదో రాదో అని రైతులు మనోవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులతో పంట నష్టపోయిన పొలాలను గుర్తించి ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన,మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, రైతు సంఘం అధ్యక్షుడు వల్లమల్ల ఎల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి కోడిరెక్క వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు రెమడాల బిక్షం, పెంటమల్ల సుకన్య, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు అనిరెడ్డి మాధవి, పొదిల లక్ష్మమ్మ,మండల నాయకులు పోదిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

భువనగిరి పట్టణం 8వ వార్డ్ లో.జమక్షణగూడెం రాంనగర్ సీతానగరం. లందగుట్ట బతుకమ్మ వేడుకలు అతి ఘనంగా జరిగాయి .తెలంగాణ మహిళలు అత్యంత ఇష్టంగా జరుపుకునే బతుకమ్మ పండుగ కు మహిళలు పోటాపోటీగా బతుకమ్మ లను పేర్చుకొచ్చారు .ఇట్టి కార్యక్రమనికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేసిన స్థానిక కౌన్సిలర్ పంగ రెక్కల స్వామి వార్డ్ మహిళలు అభినందిస్తూ గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు చీరల పంపిణీ చేశారు .కానీ ఈ ప్రభుత్వం ఇవ్వట్లేదని కౌన్సిలర్ స్వామి తో చాలా మంది మహిళలు అన్నారు .ఇట్టి కార్యక్రమంలో కో ఆప్షన్ సబిత గోపాల్ పావని విజయ లక్ష్మికడారి నరేష్. కడారి మల్లేష్. ప్రసాద్





సత్యనారాయణ.వార్డ్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.





# హాఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి మండలం హాఫిజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగను ఆడపడుచులు ప్రతి ఒక్కరు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మియాపూర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బస్తీ వాసులు మరియు చుట్టుపక్కల కాలనీ వాసులో పిల్లలు పెద్దలు అందరూ ఎంతో సంతోషంగా పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి . ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళ ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ,పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ. తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు మున్సిపాలిటీ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళ ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ,పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఎండి కాజా తన వంతు సహాయం

చేర్యాల అక్టోబర్ 11 అక్షిత ప్రతినిధి: చేర్యాల పట్టణంలోని 12వ వార్డు కు చెందిన మాచర్ల బాలమల్లు కుమారుడైన మాచర్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించినందున, శుక్రవారం చేర్యాల కాంగ్రెస్ నాయకులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి ఖాజా మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, ఒగ్గు మల్లేశం, తుమ్మ శ్రీనివాస్, ఏర్రమైసగల్ల గణేష్, మాచర్ల సొమయ్య, మాచర్ల వెంకట్, మాచర్ల రమేష్, రాచమల్ల నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



# పండగపూట తీవ్ర విషాదం





## వేరువేరు ఘటనల్లో ముగ్గురు మృతి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పన్యానాయక్ తండాకు చెందిన భూక్య మధు (28) హైదరాబాద్ లో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు దసరా పండుగ కోసం కుటుంబంతో కలిసి సొంత గ్రామానికి వచ్చిన మధు గురువారం ఉదయం తన వ్యవసాయ పొలంలో పురుగుల మందు తాగి బలవన్మరణానికి యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు మధును చికిత్స నిమిత్తం తొర్రూరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు వరంగల్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా శుక్రవారం ఉదయం పరిస్థితి విషమించి మధు మృతి చెందినట్లు వివరించారు. మృతుడికి భార్య అఖిల తో పాటు, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి**

మండలంలోని కిస్టాపురం గ్రామానికి చెందిన ఎర్ర లలిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు రాజు (20) ఈదునూరి కళ్యాణి యాకయ్య దంపతుల కుమారుడు అన్వేష్ (బన్నీ) (18)లు గురువారం సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. రాత్రి ఇద్దరు యువకులు కలిసి వెంటనే వస్తామని కుటుంబ సభ్యులకు చెప్పి ద్విచక్ర వాహనంపై కృష్టపురం నుంచి బయలుదేరారు. ఈ క్రమంలో కాట్రపల్లి రోడ్డులో వాంకుడోత్ తండా క్రాస్ రోడ్డు తోడెల బండ మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పక్కన ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టారు. దీంతో ప్రక్కనే ఉన్న పత్తి చేనులో పడి బైక్ పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలై లేవలేని స్థితిలో ఉండి అక్కడికక్కడే మృతి చెందారు మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయపర్తి ఇస్తాయి శ్రావణ్ కుమార్ తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు ఎంతో మేలు

**వెస్టీజ్ యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్: వెంకట్ రాములు**

**క్రౌన్ డైరెక్టర్లు: భాస్కర్ ఆనంద్ మరియు బాలకృష్ణ**

**కొడంగల్ లో వెస్టీజ్ ఉత్పత్తుల విక్రయ కేంద్రం ఓ డి సి సి ప్రారంభం...**

**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**

సంపూర్ణ ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు ఎంతగానో మేలని రసాయనలతో తయారైన ఆహార ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తద్వారా ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు వాడి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్ వెంకట్ రాములు, క్రౌన్ డైరెక్టర్లు భాస్కర్ ఆనంద్ మరియు బాలకృష్ణ అన్నారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలో డి.మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వెస్టీజ్ ఉత్పత్తుల ఓడీసీసీ విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెస్టీజ్ ఉత్పత్తులు వాడటం వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికపరమైన లాభాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఏలాంటి పెట్టుబడి లేకుండా సాధారణంగా నిత్యవసరాలకు కావలసిన ఉత్పత్తులు వెస్టీజ్ లో కొనుగోలు చేయడం ద్వారా డైరెక్ట్ మార్కెటింగ్ ద్వారా అపారమైన ఆర్థిక లాభాలు పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు వెస్టీజ్ ఉత్పత్తులు కొనుగోలు చేసి సంతృప్తిగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం వెస్టీజ్ ఉత్పత్తుల వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ డైరెక్టర్లు జె.శ్రీనివాస్ గౌడ్, యం.సాయన్న, ఎస్.వెంకటయ్య, బ్రాంచ్ డైరెక్టర్లు అమృత, షబానా, పరమేశ్వర్, వెంకటయ్య, మాధవరెడ్డి, ఎస్.రాజు, జె.హనుమంత్ రావు, మాసాని.వెంకటయ్య, మొగులయ్య, ప్రకాష్ గౌడ్, రాజేందర్ గౌడ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**



:జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళ ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ,పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## నర్మేటట లో విజయవంతమైన అన్నదాన కార్యక్రమం...



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతగా మంకాల కనకయ్య లక్ష్మి లు చేపించారు. నర్మెట్ట గ్రామంలో నిర్వహించినటువంటి అన్నదాన కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని అమ్మవారి భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు సూరి, విష్ణు పరశురాములు, పాటు కుల పెద్దలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్షిత బ్యూరో

జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి అని, పూలను పూజించే సంస్కృతి కేవలం ఇక్కడ మాత్రమే ఉందని, భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారని



విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు వారు కోరుకున్న రంగాలలో విజయం సాధించాలని అహ్లాదకరమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలని, శుక్రవారం నాడు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్య ప్రాథమిక అంశంగా ప్రజా ప్రభుత్వం పటిష్ట చర్యలు -మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## -ఆదర్శంగా రఘునాథపాలెం మండలంగా తీర్చిదిద్దుతున్నాం

## -పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్త పాటించాలి

## -రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

విద్య ప్రాధాన్యత అంశంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని పేద ప్రజలకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సమాజానికి కావలసిన అత్యంత ప్రాధాన్యత అంశం విద్య అని ముఖ్యమంత్రి పదవిలో వచ్చిన దగ్గర నుంచి గత 20 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు విద్యపై ఆశించిన స్థాయిలో శ్రద్ధ పెట్టకపోవడం వల్ల మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నారని ఆలోచించి ప్రపంచంతో పోటీ పడే విధంగా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.మానవజాతి పురోగతికి అవసరమైన విద్య, వైద్యం పకడ్బందీగా ఉండటం చాలా అవసరమని దీనిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు. అభివృద్ధి పరంగా మన దేశం కంటే చాలా దేశాలు ముందు ఉన్నాయని వాటితో పోటీ పడాలంటే మన విద్యార్థులకు మంచి శిక్షణ కావాలని అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని అన్నారు.గతంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో అరకొర వసతులతో పిల్లలు ఇబ్బంది పడ్డారని, ఆ పరిస్థితి మరోసారి రావద్దని ఒక్కొక్క పాఠశాలకు 300 నుంచి 350 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తున్నామని అన్నారు.ఈ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కు సూచించారు.మంచి భారతదేశ పౌరులు ఎలా ఉండాలని చాటే విధంగా తయారు చేసే స్వామి నారాయణ ట్రస్ట్ కంటే మిన్నగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలను తయారు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రానికి ఆదర్శంగా రఘునాథ పాలెం మండలాన్ని తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు.మండలంలో ప్రభుత్వ భూములు మార్క్ చేసి పెట్టుకోవాలని ఇస్కాన్ పాఠశాల కిచెన్ కృష్ణ దేవాలయం ఏర్పాటు అవుతాయని మంత్రి కలెక్టర్ కు తెలిపారు.స్వామి నారాయణ సమీకృత విద్యాలయాలు మెడికల్ కాలేజీలు రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు అయ్యాయని ఇస్కాన్ సంస్థ కూడా ఈ మండలానికి వచ్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.మన పిల్లలు చిన్న వయసులోనే గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు అవుతున్నారని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడు పిల్లలను కనిపెట్టుకొని ఉండాలని అన్నారు.డ్రగ్స్ గంజాయిపై మరింత దృష్టి పెట్టాలని వీటిని ఉక్కుపాదంతో అణిచివేయాలని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మన పిల్లలు భవిష్యత్తు కోసం 5 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. బుగ్గ వాగు నీళ్ళ ఈ మండలానికి తేవడానికి కాలువల కొరకు భూములు ఇస్తే తీసుకొని వస్తానని లేని పక్షంలో సాగర్ లిఫ్ట్ ద్వారా ఈ మండలానికి నీళ్ళు తెస్తానని అన్నారు.మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వైద్య కళాశాలలో భూమి కోల్పోయిన రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి పూర్తిగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో 3 పంటలు పండే ప్రాంతంగా రఘునాథపాలెం ఎదగాలని అన్నారు.మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్లు రుణ మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. సన్నాలు పండించే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాకు రాష్ట్రానికి ఈ రోజు చారిత్రాత్మక రోజు అవుతుందని అనేక ప్రాంతాలలో ప్రజలకు అనేక ఆకాంక్షలు ఉంటాయని కానీ ప్రతి ఒక్కరికి తమ పిల్లలకు మంచి విద్య నాణ్యమైన విద్య అందాలని




ఆశిస్తారని అది అందించేందుకు ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలు దోహద పడతాయని కలెక్టర్ తెలిపారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాలకు కలిపి నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులు క్రీడా వసతులు మంచి పౌష్టికాహారం అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు సంవత్సర కాలంలో సివిల్ పనులు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ద్వారా అన్ని కులాలు మతాల వారు కలిసి ఒకేచోట చదువుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.దీని వల్ల అందరూ సామరస్యంగా బాగా చదివే అవకాశం ఉందని, దీని వల్ల ప్రతి వర్గానికి లాభం చేకూరుతుందని సమీకృత రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నిర్మిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత నగర కార్పొరేటర్ కమర్తపు మురళి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తాం

## - రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు

**యాదాద్రి భువనగిరి**

**అక్షిత ప్రతినిధి**



రామన్నపేట సర్కిల్ పరిధిలో దసరా పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తాం అని రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శుక్రవారం అక్షిత ప్రతినిధి తో మాట్లాడుతూ.... దసరా పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తాం అని అన్నారు. రామన్నపేట సర్కిల్ పరిధిలో శనివారం జరగబోయే దసరా పండుగ వేడుకలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువకులు గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సర్కిల్ పరిధిలో ఎక్కడైన గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానస్పదంగా తిరుగుతున్నట్లైతే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి అని, పూలను పూజించే సంస్కృతి కేవలం ఇక్కడ మాత్రమే ఉందని, భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారని,విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు వారు కోరుకున్న రంగాలలో విజయం సాధించాలని అహ్లాదకరమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలని, తెలిపారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా రెండోసారి డాక్టర్ కేవి కృష్ణారావు నియామకం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ గా డాక్టర్ కేవి కృష్ణారావు గత ఆరు సంవత్సరాల నుండి తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తూ గత సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బాధ్యతలు తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనే నినాదంతో తెలంగాణ ఉద్యమకారులను భాగస్వాములు చేసి ప్రభుత్వం ఏర్పాటు లో సమర్థవంతంగా పనిచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో డాక్టర్ కేవి కృష్ణారావు చేసిన కృషి ని గ్రహించి రెండోసారి కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవిని ఏకగ్రీవంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించారు . ఈ సందర్భంగా డాక్టర్ కేవి కృష్ణారావు మాట్లాడుతూ ఉద్యమకారులందరును కలుపుకొని పోయి తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కొరకై పోరాడి ఉద్యమని మరింత బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.తమపై నమ్మకంతో మరోసారి ఈ బాధ్యత అప్పజెప్పినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు మరియు రాష్ట్ర

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2006-07 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వారికి విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసి ఉన్నత స్థాయిలో నిలిపిన ఉపాధ్యాయులు రవీందర్ బాబు ,రాజేంద్రప్రసాద్ ,శ్యామ్, జలీల్, రవి ,శ్రీనాథ్, బాబు, ఆనంద్ ,రామ్మూర్తి ,బోధనేతర సిబ్బంది స్వామి వెంకన్నలను 2006-07 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి మధుర స్మృతులను పాఠశాలతో వారికున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత అందరూ వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడం ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పెండ్యాల వంశీకృష్ణ ,ఎండి మొయినుద్దీన్ ,ఎద్దు రమేష్, వినోద్ కుమార్ ,హరీష్, పెద్దగోని అనిల్ ,వెంకటేష్, రాజేష్ ఖన్నా ,నవీన్ ,చిర్రా అనిల్ ,రోజా రాణి ,స్వాతి, స్రవంతి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు- మాజీ ఎంపీ నామ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

విజయదశమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్యస్ పార్టీ మాజీ లోక్ సభపక్ష నేత ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పండుగను మన సంస్కృతి సాంప్రదాయాల పరంగా అత్యంత ప్రత్యేకంగా భావిస్తారని చెప్పారు. దసరా పండుగ భారతీయ ఆచార వ్యవహారాల్లో మంచిపై చెడుపై విజయం సాధించిన చిరస్మరణీయ ఘట్టానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. చెడుపైన సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకోవడం ద్వారా ధర్మానికి గెలుపు ప్రతి మనిషికి స్ఫూర్తి నింపుతుందన్నారు.ఈ దసరా పండుగ సందర్భంగా జమ్మి పూజ, శమి పూజతో పాటు శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంత ప్రత్యేకతన్నారు. పెద్దలకు సేవ చేయడం వారి ఆశీర్వాదాలు పొందడం మన సంస్కృతి విలువలను గుర్తు చేస్తుందన్నారు.ఈ దసరా రోజున విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు కొత్త ఆశలతో నూతన సంకల్పాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ అందరికీ నామ దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# ఖమ్మం రామాలయం సెంటర్లో అన్నదానం ప్రారంభించిన కార్పొరేటర్ దుద్దుకూరి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం మామిళ్లగూడెం 49 వ డివిజన్ రామాలయం సెంటర్లో దుర్గా దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మ స్థాపనకు నిదర్శనంగా, విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. దసరా రోజున శుభసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్-బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అని భాస్కర్ రావు అన్నారు. తెలంగాణ స్ఫూర్తితో దేశం ప్రగతిబాటలో నడువాలని ఆకాంక్షించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని దసరా సందర్భంగా భాస్కర్ రావు కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రగతి పథంలో నడిపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ ఎస్సే శ్రీరామరక్ష అని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు.

# చెడుపై మంచి విజయం

## ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## నల్లమోతు సిద్దార్థ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మ స్థాపనకు నిదర్శనంగా, విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. దసరా రోజున శుభసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్-బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అని నల్లమోతు సిద్దార్థ అన్నారు. తెలంగాణ స్ఫూర్తితో దేశం ప్రగతిబాటలో నడువాలని ఆకాంక్షించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని దసరా సందర్భంగా నల్లమోతు సిద్దార్థ కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రగతి పథంలో నడిపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ ఎస్సే శ్రీరామరక్ష అని, మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఘనత నల్లమోతు భాస్కర్ రావుకే దక్కుతుందని సిద్దార్థ తెలిపారు.



# వాజేడు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శబరిష్

**ఆదివాసీ ప్రజలకు అండగా ఉండాలి, చట్టాల పట్ల వారికి అవగాహన కల్పించాలి**

**మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి,**

**పోలీస్ ఉద్యోగం బాధ్యతతో, క్రమశిక్షణతో చేయాలి**

**విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్ పి డాక్టర్ శబరిష్ ఐపీఎస్.**

**ములుగు, అక్షిత బ్యూరో**

వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం వాజేడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఐపీఎస్ తనిఖీ చేశారు.స్టేషన్ లోని రికార్డ్స్, సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధిత వ్యక్తులనుంచి ఫిర్యాదులను స్వీకరించిన వెంటనే వారికి రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ నమోదు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివాసి ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున వారికి చట్టాల పట్ల అవగాహన కల్పించాలని, వారికి అండగా ఉండాలని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైనందున ప్రజల భద్రతే ధ్యేయంగా పనిచేయాలని, ఆదివాసి ప్రజల ప్రాణాలు బలిగొంటున్న మావోయిస్టుల కదలికల పై నిఘా పెంచాలని ఎస్పీ తెలియజేశారు.అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడని, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది భాధ్యతతో కూడుకున్నదని క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలనీ విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సి ఐ కుమార్ వాజేడు ఎస్సై హరీష్, ఏ ఎస్ ఐ ఇమన్నావల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూలే బీసీ విదేశీ విద్యానిధికి నిధులు విడుదల చేయాలి

**అనాధ శాఖగా...బీసీ సంక్షేమ శాఖ**

**లింగంగౌడ్ ధ్వజం**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి**

విదేశాలలో చదువుకునే మెరిట్ బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల రూపాయల చొప్పున విదేశీ విద్యా నిధి పథకం అమలు చేస్తుందని అది వస్తుందనే ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని గత రెండు సీజన్ ల నుంచి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారే గాని ఆ తర్వాత వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ధ్వజమెత్తారు.దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్మ జ్యోతిబాపూలే బిసి విదేశీ విద్యానిధి పథకాన్ని నిధుల విడుదల చేయాలని, అర్హులైన వారిని జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం జనవరి,ఆగస్టు మధ్యలో ఐదు వేల మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని,నెలలు గడుస్తున్న అభ్యర్థులను ఖరారు చేయడంలో నిర్లక్షం వహిస్తున్నారని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఒక అనాధ శాఖగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు రాంబాబు యాదవ్, నక్క సుధాకర్, దోనేటి శేఖర్ పాల్గొన్నారు.

# గవర్నమెంట్ ప్లీడర్లుగా ఎం.శ్రీధర్ గౌడ్,జి.వెంకట్ రెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం సీనియర్ సివిల్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టుల్లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లుగా స్థానిక న్యాయవాదులు ఎం.శ్రీధర్ గౌడ్,జి.వెంకట్ రెడ్డిలను నియమిస్తూ రాష్ట్ర న్యాయ, చట్ట, శాసనసభ వ్యవహారాల రాష్ట్ర కార్యదర్శి ఆర్. తిరుపతి జిఓ ఆర్డీలను ఈ నెల 9న జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కాలపరిమితి ఉంటుందని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆయా కోర్టులకు సంబంధించి భూ సేకరణయేతర ప్రభుత్వ సివిల్ కేసులను వెంకట్ రెడ్డి, భూసేకరణ కేసులను శ్రీధర్ గౌడ్ 3 సంవత్సరాల వరకు వాదిస్తారని పేర్కొన్నారు. ఎంఎ, ఎల్ఎల్ ఎం చేసిన వెంకట్ రెడ్డి 2002లో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా నమోదు చేసుకుని స్థానిక కోర్టుల్లో ప్రాక్టీసు ప్రారంభించారు. అదేవిధంగా శ్రీధర్ గౌడ్ రెండో సారి ఎజిపిగా నియమితులయ్యారు. వారి నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం ప్రకటించారు.

# మహిశాసురమర్ధినిగా ... దుర్గా మాత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారు మహిసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిందని శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ కన్నెకంటి ఉపేందర్ మాట్లాడుతూ గత 24 సంవత్సరాల క్రితం శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడి నిర్మాణం చేసుకొని శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్ట చేసుకుని ఆనాటి నుండి నేటి వరకు భక్తి శ్రద్దలతో గ్రామ పెద్దలు, ప్రజలు శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారు భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లిగా దర్శనమిస్తూ వస్తున్నదని వారన్నారు. 2025సంవత్సరంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రతిష్ట చేసి 25 సంవత్సరాలు నిండుతున్న సందర్భంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో సిల్వర్ జూబ్లీ జరుపుకోవాలన్నారు. వచ్చే సంవత్సరంలో మహా కుంభాభిషేకం చండీయాగం పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయని వారన్నారు. గ్రామ ప్రజలకు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి దంపతులను ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో గుడి అర్చకులు నాగేంద్రశర్మ, సునిత, పద్మ, శివ, గడ్డం కోటేశ్వరరావు, కన్నె కంటి రాజేశ్వరి, గీతా, అమిత్, రాహుల్, కన్నేకంటి లలిత, దివ్య, ఈశ్వరమ్మ, సరిత, బంటు దేవివరప్రసాద్, శివ, మోహన్, సుజాత, వెంకటమ్మ, రాంబాబు పాల్గొన్నారు

# మొల్కపట్నంలోనే ప్రజాపాలనకు పునాదులు

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**వేములపల్లి అక్షితన్యూస్:**

తోపుచర్ల ఫిర్కాలోరాజకీయ చైతన్యం కలిగిన వేములపల్లి మండలం మొల్కపట్నంగ్రామం లోఅర్హులైననిరుపేదకుటుంబాలకు రెండు పడకల ఇళ్లకు మరమత్తులు చేయించి పట్టా లనుఅందించడంతోనేప్రజాపాలనకు పునాదులు పడ్డాయని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ అన్నారు.శుక్రవారం వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో బిఆర్ ఎస్ పాలనలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిమాట్లాడుతూ గత ప్రభుత్వహయాంలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణి చేయడంలో ఆనాటిపాలకులు అలసత్వంతవహించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వంఅనడానికి నిదర్శనం గ్రామంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ అన్నారు.నేటితో ప్రజా పాలనకుపునాదులు పడ్డాయన్నారు.ఈ ప్రజా పాలనలో ప్రతీ పేదమధ్య తరగతి కుటుంబానికి అభివృద్ధిసంక్షేమం అందుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

